మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, శనివారం 12-09-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 04 పేజీలు : 8 వెల : 1 రూపాయి

పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు

వైఎస్ఆర్ ఆసరా ప్రారంభించిన సీఎం జగన్

అమరావతి: మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో 'వైఎస్సార్ ఆసరా' పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎన్నికల నాటికి ఉన్న రుణాలన్నీ చెల్లిస్తామని హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. 87 లక్షల మంది మహిళలకు రూ.27వేల కోట్ల రుణాలున్నాయని, నాలుగు విడతల్లో 'వైఎస్సార్ ఆసరా' ద్వారా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. తొలివిడతలో రూ.6,792.20 కోట్లు జమ చేస్తున్నామన్నారు. "పీఅండ్‌జీ, హెచ్‌యూఎల్ లాంటి మల్టీనేషనల్ కంపెనీల ద్వారా మహిళలకు చేయూతనిస్తాం. పసిపిల్లల నుంచి అవ్వల వరకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. తల్లి, బిడ్డలకు పౌష్టికాహారం అందించేలా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్, ఆరేళ్ల పిల్లల నుంచి ఇంటర్ విద్యార్థుల చదువుల కోసం అమ్మఒడి అమలు చేస్తున్నాం. అమ్మఒడి ద్వారా 82 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కలుగుతుంది. ఉన్నత చదువుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టిన రూ.1800 కోట్ల బకాయిలను చెల్లించాం. హాస్టల్ ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల కోసం వసతి దీవెన అమలు చేస్తున్నాం. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.1400 కోట్లు ఖర్చు చేశాం. 45-60 ఏళ్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు చేయూత అందించాం. ఏడాదికి రూ.18,750ల చొప్పున అందిస్తున్నామని" సీఎం పేర్కొన్నారు.

30 లక్షల మంది అక్కాచెల్లెమ్మలకు ఇళ్లపట్టాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కొంతమంది కావాలనే ఇళ్ల పట్టాల కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని, త్వరలోనే ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలకు రూ.2,250 పింఛన్ ఇస్తున్నామని సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామని, మద్యాన్ని నియంత్రించేందుకు 43వేల బెల్ట్‌షాపులు తొలగించామని పేర్కొన్నారు. 4,380 పర్మిట్ రూమ్‌లను రద్దు చేశాం. 33శాతం మద్యం షాపులు తగ్గించామని వెల్లడించారు. ఏపీలోని ప్రతి ఇంటిలో ఉండేలా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని సీఎం జగన్ తెలిపారు.

- మొదటి విడతగా రూ.6,792.20 కోట్ల రూపాయలు
- బ్యాంకు ఖాతాలకు నేరుగానే జమ

వై.యస్.ఆర్ ఆసరా పథకంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి

విశాఖపట్నం : కుటుంబంలో పురుషులతో పాటు సమాన అవకాశాలు దక్కాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం తాడేపల్లి నుండి ఆయన వై.యస్.ఆర్ ఆసరా పథకంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వై.యస్.ఆర్ ఆసరా పథకం క్రింద రాష్ట్రంలోని 8,71,302 పొదుపు సంఘాలలో ఉన్న 87,74,674 మంది అక్కాచెల్లెమ్మలకు 2019 ఏప్రిల్ 11 నాటికి వారి సంఘాలలో ఉన్న అప్పు నిల్వ మొత్తం రూ. 27,168.83 కోట్లను నేరుగా నాలుగేళ్లలో సంఘాల పొదుపు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని, అందులో మొదటి విడతగా రూ.6,792.20 కోట్ల రూపాయలను నేరుగా సెప్టెంబర్ 11న సంఘాల పొదుపు ఖాతాలకు జమచేయడం జరుగుతుందన్నారు. మహిళా సాధికారత దిశగా అక్కా చెల్లెమ్మలు అడుగులు వేయుటకు ప్రతి పథకం ఉపయోగపడాలని తెలిపారు. కుటుంబంలో పురుషులతో పాటు సమాన అవకాశాలు మహిళలకు దక్కాలని పేర్కొన్నారు. గర్భవతులుగా వున్న దశ నుంచి ప్రతి దశలోనూ అక్కచెల్లెమ్మలకు ప్రభుత్వమే అన్నీ చూసుకుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ "విశాఖపట్నం జిల్లాలో మొత్తం" స్వయం సహాయక సంఘాలు 63,476 ఉండగా రూ. 1837.76 కోట్లు అందుతుందని, ఇందులో మొదటి విడతగా రూ. 459.43 కోట్లు విడుదల చేయడం తరువాయి 2లో..

త్వరలో నిజాలు నిగ్గు తేలుస్తాం

హోం మంత్రి మేకతోటి సుచరిత

ప్రకాశం: అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోని రథం అగ్నికి ఆహుతైన ఘటనపై ప్రభుత్వం సీబీఐ ఎంక్వైరీ వేసిందని, త్వరలో నిజాలు నిగ్గు తేలుస్తామని హోం మంత్రి మేకతోటి సుచరిత అన్నారు. రథం తగలపడటం వెనుక కుట్ర కోణం దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రతి పక్షాల విమర్శలు చూస్తుంటే.. ఆ అనుమానాలు మరింత బలపడుతున్నాయన్నారు. ఏది ఏమైనా సీబీఐ ఎంక్వైరీలో అన్నీ తేలుతాయని.. తరువాయి 2లో..

విద్య తరగతి గదికి పరిమితం కావద్దు

విద్యాశాఖ సదస్సులో ప్రసంగించిన మోదీ

దిల్లీ: పాఠశాలల్లో బోధన భాషపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా మాతృ భాషలోనే బోధించడం వల్ల విద్యార్థులు విషయాలను సులువుగా అర్థం చేసుకోవడంతోపాటు మరింత జ్ఞానాన్ని సంపాదించగలుగుతారని స్పష్టం చేశారు. మార్కుల జాబితానే విద్యార్థులకు 'ప్రెజర్ షీట్', తల్లిదండ్రులకు 'ప్రెస్టేజ్ షీట్'గా మారిందని ప్రధానమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ ఒత్తిడిని తొలగించేందుకే తరువాయి 2లో..

స్టార్టప్ ఎకోసిస్టంలో ఏపీకి తొలి ర్యాంక్

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్టార్టప్ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ సత్తా చాటింది. 22 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు స్టార్టప్ ర్యాంకింగ్స్‌లో పోటీపడగా ఎమర్జింగ్ స్టార్టప్ ఎకోసిస్టం విభాగంలో ఏపీ మొదటి స్థానంలో నిలిచింది. ఈ విభాగంలో ఏపీ తర్వాతి స్థానాల్లో వరుసగా అసోం, చత్తీస్‌గఢ్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు,యూపీలు నిలిచాయి. పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య శాఖ 2019 సంవత్సరానికి ప్రకటించిన స్టార్టప్ తరువాయి 2లో..

మహిళల అభ్యున్నతి కోసమే

వై.యస్.ఆర్.ఆసరా

రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారామ్

శ్రీకాకుళం : రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే వై.యస్.ఆర్. ఆసరా పథకం ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారామ్ కొనియాడారు. శుక్రవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.ఆర్.ఆసరా పథకం ప్రారంభించిన కార్యక్రమానికి శాసనసభాపతి హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం శాసనసభాపతి మీడియాతో మాట్లాడుతూ వై.యస్.ఆర్.ఆసరా పథకం దేశంలోనే సరికొత్త అధ్యాయమని కొనియాడారు. రాష్ట్రంలోని 8,71,302 పొదుపు సంఘాల్లోని 87,74,674 మంది అక్కచెల్లేమ్మలకు 2019 ఏప్రిల్ 11 నాటికి రూ.27,168.83 కోట్ల రుణాలు ఉన్నాయని, వాటిని నాలుగేళ్లలో సంఘాల పొదుపు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని అన్నారు. తొలి విడతగా రూ.6,792.20 కోట్లను అక్కాచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమచేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటామని ఎన్నికల సమయంలో మాట ఇచ్చారని, ఆ మాటకు కట్టుబడి రాష్ట్రంలోని ఆడపడుచులకు సోదరుడుగా ఉంటూ వారి ఖాతాల్లో నగదును జమచేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు ఇది పండగ రోజని, 88 లక్షల మంది మహిళల నమ్మకాన్ని నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రిదని కొనియాడారు. ఈ డబ్బులు ఆడపడుచుల వ్యక్తిగత, కుటుంబ తరువాయి 2లో..

'మన ఆరోగ్యం మన చేతుల్లోనే' పుస్తకావిష్కరణ

విశాఖపట్నం : అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోని రథం దగ్ధమైన ఘటన వెనుక టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, ఆయన అనుచరుల హస్తం ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ప్రవాస అంధ్రుడిలా హైదరాబాద్‌లో ఉంటూ రాష్ట్రంలో అలజడి సృష్టించాలనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కోరామని, త్వరలోనే చినబాబు, పెదబాబు హస్తం బయటపడుతుందంటూ చంద్రబాబు, నారా లోకేశ్‌లను ఉద్దేశించి విమర్శించారు. అంతర్వేదిలో గలాటా సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగాయని ప్రచారం చేయాలనుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనలో గుంటూరు, హైదరాబాద్ వ్యక్తుల ప్రమేయాన్ని పోలీసులు గుర్తించారని తెలిపారు. స్థానికంగా శుక్రవారం జరిగిన 'మన ఆరోగ్యం మన చేతుల్లోనే' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విజయసాయిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖ కేంద్రంగా ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ప్రకటనతో ఇక్కడి భూములకు ధరలు పెరిగాయన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి ఘటనల్లో ఇప్పటికే పలువురిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

మతాల పేరిట విధ్వంసం : మంత్రి అవంతి

అంతర్వేది ఘటనపై సీబీఐ విచారణకు సీఎం ఆదేశించడం సంతోషకరమని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రంలో మతాల పేరిట విధ్వంసం సృష్టించే యత్నం కొన్ని పార్టీలు చేస్తున్నాయని తరువాయి 2లో..

Star Facilities with Economic Price @999/-
Centrally located with good hospitality
• 32 " LED TV with USB drive
• E-Safe Locker
• Coffee / Tea Maker
• WIFI Internet
• 24 Hrs running hot/cold water
• Lift facility
• Standby Generator
• Complimentary Mineral Water Bottle
Hotel VB Grand
9-3-17, Beside NH-5, Opp. Automotive Manufacturers, Pithapuram Colony, Visakhapatnam-3
Cell : 07680-995759, 0891-2750555

'వైఎస్సార్ ఆసరా' తో అక్కాచెల్లెమ్మలకు బాసట

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి

శ్రీకాకుళం : రాష్ట్రంలోని 8 లక్షల 71 వేల 302 పొదుపు సంఘాల్లోని 87 లక్షల 74 వేల674మంది అక్కాచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వై.యస్.ఆర్.ఆసరా పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఇందుకోసం రూ.27,168.83 కోట్ల రుణాలను నాలుగు విడతల్లో చెల్లిస్తున్నట్లు సిఎం చెప్పారు. శుక్రవారం ఉదయం సిఎం క్యాంపు కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.ఆర్.ఆసరా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ 21వ శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళలు మీరేనని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఎన్నికల నాటికి స్వయం సహాయక సంఘాల్లో ఉన్న రుణాలన్నీ చెల్లిస్తామని హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం వై.యస్.ఆర్.ఆసరా పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రంలోని 8,71,302 పొదుపు సంఘాల్లోని 87,74,674 మంది అక్కచెల్లమ్మలకు 2019 ఏప్రిల్ 11 నాటికి రూ.27,168.83 కోట్ల రుణాలు ఉన్నాయని, వాటిని నాలుగేళ్లలో సంఘాల పొదుపు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని చెప్పారు. తొలి విడతగా రూ.6,792.20 కోట్లను సెప్టెంబర్ 11న నేరుగా అక్కాచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమచేసామని, ప్రతీ అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటామని మాట ఇచ్చామని, ఆ మాటకు కట్టుబడి ఓ అన్నగా, తమ్ముడిగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదును జమచేస్తున్నట్లు సిఎం పేర్కొన్నారు. ఈ డబ్బులు ఏ విధంగా ఉపయోగించుకోవాలనే దానిపై ఎటువంటి షరతులు లేవని, అక్కా చెల్లెమ్మల వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు, జీవనోపాధికి వాడుకోవచ్చునని, లేదా వ్యాపారాల కొరకు ఉపయోగించుకోవచ్చునని సిఎం స్పష్టం చేసారు. వ్యాపారాలకు ఉపయోగించుకుంటే వ్యాపారవేత్తలుగా మారి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం ద్వారా మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఇందుకు పిఅండ్ జి, వై.యస్.ఆర్ చేయూత క్రింద జిల్లాలో 1,81,790 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.340.85 కోట్లు అందిందని వివరించారు.

సరుబుజ్జిలి మండలానికి చెందిన జై సంతోషిమాత సంఘం సభ్యులు పెద్ది నిర్మల వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రితో మాట్లాడుతూ 3,648 కి.మీ సుదీర్ఘ పాదయాత్ర లో మా కష్టాలు చూసారు 'అన్నా' , అందుకే మాకు ఆసరా అందించారని చెప్పారు. మా జిల్లాలో ఆసరాగా మొదటి విడతగా రూ.377.17 కోట్లు అందిందన్నా అని చెప్పారు. వై.యస్.ఆర్.చేయూత క్రింద రూ.18,750, నేతన్న నేస్తం క్రింద రూ.24 వేలు, రైతు భరోసాగా రూ.7,500, అమ్మఒడి క్రింద రూ.15 వేలు లబ్దిపొందానన్నా అని సిఎంకు వివరించారు. అక్కాచెల్లమ్మలు ఇతర పథకాల ద్వారా కూడా లబ్ది పొందారని, అందరూ ధన్యవాదాలు తెలియజేయమన్నారు అన్నా అని ఆమె చెప్పారు . ఆసరా కోటి వరాల మణిరత్నంగా ఉందని, ఆసరా క్రింద మా సంఘానికి రూ.3.40 లక్షలు అందిందన్నా అని సంతోషం వ్యక్తం చేశారు. పుట్టిన బిడ్డ నుండి శతాధిక వృద్ధుల వరకు పథకాలు అమలు చేస్తున్నారని, మీరు సిఎంగా చరిత్రలో నిలిచిపోతారు అన్నా అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగులేనప్పటికి పథకాలు విజయవంతంగా అమలు చేయడం సంతోషం కలిగిస్తుందని, చీరల వ్యాపారం పెట్టి జీవనం సాగిస్తున్నామని ఆమె చెప్పారు. నా భర్త 2013 లో మరణించారని, నాకు పింఛను అందుతుంది. ఉదయాన్నే తలుపుతట్టి పింఛను అందిస్తున్నారని ఆమె సిఎంకు వివరించారు.

అన్నా మీతో మాట్లాడటం గొప్ప అవకాశం, నాకు ఎంతో ఆనందంగా ఉందని, కలకాలం మీరే సియంగా ఉండాలన్నా అని కితాబిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రెవిన్యూ శాఖామాత్యులు ధర్మాన క్రిష్ణ దాస్, శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు,రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు, పాలకొండ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి, డిసిసిబి ఛైర్మన్ పాలవలస విక్రాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు బి.నగేష్, బిసి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు జి.రాజారావు, మెప్మా పథక సంచాలకులు ఎం.కిరణ్ కుమార్, మాజీ కేంద్ర మంత్రి డా.కిల్లి కృపారాణి., దువ్వాడ శ్రీనివాస్, మామిడి శ్రీకాంత్, సుగుణారెడ్డి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

హల్ లాంటి మల్టీనేషనల్ కంపెనీల ద్వారా మహిళలకు చేయూతను ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహిళలు సాధికారత దిశగా అక్కచెల్లెమ్మలు అడుగులు వేసేందుకు ప్రతి పథకం ఉపయోగపడాలి. కుటుంబంలో పురుషులతో సమాన అవకాశాలు దక్కాలి. అందుకు ప్రభుత్వం పూర్తిసహకారం అందించాలి అందులో భాగంగానే

గత 15 నెలల్లో అక్కచెల్లెమ్మల చేతికే అమ్మఒడి పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమచేయడం జరిగిందన్నారు. జగనన్న వసతి దీవెన క్రింద 18 లక్షల మంది మహిళలకు 1,221 కోట్లు, వై.యస్.ఆర్.కాపునేస్తం ద్వారా 2.36 లక్షల మందికి రూ.354 కోట్లు, జగనన్న విద్యాదీవెన క్రింద 12 లక్షల మందికి రూ.4వేల కోట్లు, వై.యస్.ఆర్.చేయూత ద్వారా 22 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ అక్కాచెల్లెమ్మలకు రూ.4,312 కోట్లు , వై.యస్.ఆర్.సున్నావడ్డీ క్రింద రూ.1,400 కోట్లు నేరుగా అక్కాచెల్లెమ్మల ఖాతాల్లోకి జమచేసినట్లు సిఎం గుర్తుచేసారు. మహిళల రక్షణ కోసం దిశా చట్టం ఏర్పాటుచేసామని, రాష్ట్రంలోని 30 లక్షల మంది అక్కాచెల్లెమ్మలకు త్వరలో ఇళ్లపట్టాలను పంపిణీ చేయనున్నట్లు సిఎం వివరించారు.

జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 51,764 స్వయం సహాయక బృందాలకు రూ.1508.71 కోట్లు అందుతుందని, ఇందులో మొదటి విడతగా రూ.377.17 కోట్లు విడుదల చేసినట్లు సిఎంకు తెలిపారు. జిల్లాలోని 5,71,369 మంది మహిళలు ప్రయోజనం పొందుతారని, 6 మునిసిపాలిటీలకు చెందిన 4724 సంఘాలకు మొదటి విడత రూ.37.25 కోట్లు, 7 గిరిజన మండలాలకు చెందిన 7057 సంఘాలకు మొదటి విడత రూ.39.06 కోట్లు, 31 మండలాలకు చెందిన 39,983 సంఘాలకు మొదటి విడత రూ.300.86 కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

విశాఖ ఉక్కును పోస్కో కి అప్పగిస్తే సహించేది లేదు

-తక్షణమే పోస్కో తో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి : ఇంటక్

గాజువాక : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ తో పోస్కో జాయింట్ వెంచర్ ని వ్యతిరేకిస్తూ ఇంటక్ ఆధ్వర్యంలో శుక్రవారం 8 గం నుండి 9 గం వరకు టి టి ఐ జుంక్షన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగాలతో పాటు, ఎన్నో వేలమంది ప్రజలు నీడనిచ్చే ఇంటిని, అన్నం పెట్టే భూములను ధారాదత్తం చేసి జాతికి అంకితం చేసిన ఈ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని కార్మికుల నిబద్ధత, అకుంఠిత దీక్షలతో అగ్రగామిగా నిలిచి కొన్ని లక్షల మందికి జీవనోపాధి కల్పిస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. అలాంటి మన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ భూములను సౌత్ కొరియా కంపెనీ అయినటువంటి 'పోస్కో' కి కారు చౌకగా అప్పగిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి గాని, దానికి సహకరిస్తున్న ఉక్కు యాజమాన్యానికి ఉక్కు కార్మికుల ఆర్తనాదాలు గానీ, నిరసన జ్వాలలు వినిపించడం లేదా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలే ఆధునిక దేవాలయాలు అనే స్థాయి నుండి ప్రభుత్వాలే ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే స్థాయికి దిగజారిపోయి పక్క దేశాలకు అమ్ముకొని, సొమ్ము చేసుకునే పనిలో ప్రభుత్వాలు నిమగ్నమయ్యాయని ఆరోపించారు. విశాఖ ఉక్కు కార్మికులకు గానీ కర్మాగారానికి గాని , కష్టం కలిగేలా నష్టం చేకూరేలా ఎటువంటి నిర్ణయం తీసుకున్నా ఉపేక్షించేది లేదని ఇంటక్ హెచ్చరించింది. తక్షణమే పోస్కో తో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని లేనిచో కార్మిక ఆగ్రహానికి గురై తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంధం వెంకటరావు, డి .సంపూర్ణ , బి మురళి రాజు , మద్ది అప్పలరాజు, బి ఎన్ రాజ్, నెల్లి అప్పలరాజు, గౌరి ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, వేణు వర్మ, పీవీ రమణ మూర్తి, కోవిరి అవతారం, ఎస్.నూకరాజు, కొరడా వెంకటరావు, డి.యాలజీ, ఆర్. జగదీష్ కుమార్, పీవీ నగేష్, సుబ్బరాజు, రాథోడ్, బి.రామారావు, ఎల్ వి రమణయ్య, సైనికుడు, నర్సింగరావు, సుదర్శన్, జి. వి. సుబ్బయ్య, బి.అప్పలస్వామి, గంగవరం గోపీ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

కుటుంబంలో పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు దక్కాలి

జరుగుతుందన్నారు. 6,61,317 మంది మహిళలు ప్రయోజనం పొందుతారని, జివియంసి కి 21980 స్వయం సహాయక సంఘాలు ఉండగా, 222675 మంది ప్రయోజనం పొందనున్నారని, వీరికి రూ.596.02 కోట్లు అందుతుందని, మొదటి విడతగా రూ.149 కోట్లు వారి ఖాతాలకు జమకానుందని, డిపిఎంయు లో 36098 స్వయం సహాయక సంఘాలలో 377446 మంది సభ్యులకు రూ.1130.62 కోట్లు అందనుందని, మొదటి విడతగా 282.65 కోట్లు వారి ఖాతాలకు జమకానుందని, టిపియంయు లో 3645 సంఘాలు ఉండగా 38561 మంది సభ్యులకు రూ.53.38 కోట్లు అందనుందని, మొదటి విడతగా 13.35 కోట్లు వారి ఖాతాలకు జమకానుందని, ఎంఇపిఎంఎ లో 1753 సంఘాలు ఉండగా వీరిలో 22635 మందికి రూ.57.74 కోట్లు అందనుందని, మొదటి విడతగా 14.43 కోట్లు వారి ఖాతాలకు జమకానుందని పేర్కొన్నారు. వై.యస్.ఆర్. ఆసరా వలన మహిళలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. చీడికాడ మండలానికి చెందిన సాయిబాబా గ్రూపు సంఘం సభ్యులు నాగమణి వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రితో మాట్లాడుతూ 3648 సుదీర్ఘ పాదయాత్ర లో మా కష్టాలు చూసారు అన్నారు. ఆసరా వలన 9 వేల రూపాయలు వచ్చిందని, దీనితో ఒక దేశవాలీ ఆవును కొనుగోలు చేసుకొని డెయిరీ ఫారం పెట్టుకుంటామని చెప్పారు. ఒక ఎకరం భూమి ఉందని, ఎరువులు లేకుండా పంటలు పండించుకుంటామని చెప్పారు. పుట్టిన బిడ్డ నుండి శతాధిక వృద్ధుల వరకు పథకాలు అమలు చేస్తున్నారని, నాభర్తకు వికలాంగ ఫించను అందుతుందని, విద్యాదీవెన, తదితర పథకాలతో తాను లబ్దిపొందినట్లు ముఖ్యమంత్రికి వివరిస్తూ సంతోషం వెలిబుచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగులేనప్పటికి పథకాలు విజయవంతంగా అమలు చేయడం సంతోషం కలిగిస్తుందని చెప్పారు. విశాఖపట్నం జిల్లా మహిళలందరి తరపున ధన్యవాధాలు తెలియజేస్తున్నాను అన్నా అని తెలిపారు. అనంతరం మహిళలకు గ్రూపు సంఘాలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఆసరా చెక్కులను అందజేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, జాయింట్ కలెక్టర్-3 గోవిందరావు, మాజీ శాసన సభ్యులు మళ్ల విజయ ప్రసాద్, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, మెప్మా, తదితర అధికారులు పాల్గొన్నారు.

విద్య తరగతి గదికి పరిమితం కావద్దు

తాజాగా 'జాతీయ విద్యావిధానం-2020'ను తీసుకొచ్చామన్నారు. '21వ శతాబ్దంలో పాఠశాల విద్య' పేరుతో కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన శిక్షా పర్వ్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. విద్యను కేవలం తరగతి గదులకే పరిమితం చేయకూడదని.. బోధనలో వినూత్న పద్ధతులు అవలంభించడం ద్వారా విద్యార్థులు బహుముఖ జ్ఞానం పొందేందుకు వీలుంటుందని ప్రధాని అభిప్రాయపడ్డారు.

మాతృభాషలోనే సులభంగా..

'జాతీయ విద్యావిధానం-2020 ఆమోదించిన తర్వాత బోధన భాషపై చాలా చర్చ జరుగుతోంది. కేవలం జ్ఞానాన్ని పొందడానికి భాష ఓ సాధనం మాత్రమే.. భాషే జ్ఞానం కాదు' అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. కేవలం పుస్తకాల జ్ఞానానికే పరిమితమైన ప్రజలు.. ఈ ముఖ్యమైన తేడా గమనించడంలేదని అభిప్రాయపడ్డారు. ఏ భాషలో బోధిస్తే చిన్నారులు తేలికగా నేర్చుకుంటారో..అదే బోధన భాష అని స్పష్టం చేశారు. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోందని తెలిపారు. అంతేకాకుండా చిన్నారులు వారి ఇంట్లో ఏ భాష వింటారో, అదే భాషలో బోధిస్తే సులభంగా అర్థం చేసుకుంటారని సూచించారు. అందుకే కనీసం ఐదో తరగతి వరకు బోధన భాష మాతృభాషలోనే కొనసాగాలని నూతన జాతీయ విద్యావిధానం సూచిస్తోందని అన్నారు. అయితే, ఇంగ్లిషుతోపాటు ఇతర భాషలను నేర్చుకునేందుకు మాత్రం ఎటువంటి పరిమితులు లేవని ప్రధానమంత్రి స్పష్టంచేశారు. 'జాతీయ విద్యావిధానం-2020' అమలులోభాగంగా ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేసేందుకు 'శిక్షా పర్వ్'ను ఈ సెప్టెంబర్ 8 నుంచి 25 వరకు నిర్వహిస్తున్నారు. దీనిలోభాగంగా జాతీయ విద్యావిధానంలోని వివిధ అంశాలపై దేశవ్యాప్తంగా వెబినార్లు, వర్చువల్ సమావేశాలు, కాన్క్లేవ్ లను విద్యామంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది.

వై.యస్.ఆర్.ఆసరా

అవసరాలకు, జీవనోపాధికి వాడుకోవచ్చని లేదా వ్యాపారం చేయాలనుకుంటే ప్రభుత్వమే అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళల సాధికారత దిశగా అక్కచెల్లెమ్మలు అడుగులు వేసేందుకు ప్రతి పథకం ఉపయోగపడాలనేది ముఖ్యమంత్రి తపన అని, కుటుంబంలో పురుషులతో సమాన అవకాశాలు మహిళలకు దక్కాలని, ఇందుకు ప్రభుత్వం పూర్తిసహకారం అందిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని ప్రభుత్వ పథకాలు నేరుగా అక్కచెల్లెమ్మలకే దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అందులో భాగంగానే అమ్మఒడి, వై.యస్.ఆర్.కాపునేస్తం, వై.యస్.ఆర్.చేయూత, వై.యస్.ఆర్.భరోసా, రైతు భరోసా , వై.యస్.ఆర్.సున్నావడ్డీ పథకాలని గుర్తుచేసారు. మహిళల రక్షణ కోసం దిశా చట్టం అమలుచేసామని, అలాగే రాష్ట్రంలోని 30 లక్షల మంది మహిళలకు త్వరలో ఇళ్లపట్టాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు సభాపతి వివరించారు.

జిల్లాలో మొత్తం 51,764 స్వయం సహాయక బృందాలు ఉన్నాయని, ఈ పొదుపు సంఘాలకు నాలుగేళ్లలో రూ.1508.71 కోట్లు అందుతుందని చెప్పారు. ముందుగా మొదటి విడతగా రూ.377.17 కోట్లు విడుదల చేయడం జరిగిందని, దీంతో జిల్లాలోని 5,71,369 మంది మహిళలు ప్రయోజనం పొందుతున్నట్లు సభాపతి వివరించారు. జిల్లాలోని 6 మునిసిపాలిటీల్లో 4,724 సంఘాలు, 7 గిరిజన మండలాల్లో 7,057 సంఘాలు, మైదాన ప్రాంతంలోని 31 మండలాల్లో 39,983 సంఘాలకు మొదటి విడత రూ.377.17 కోట్లు విడుదల చేసినట్లు ఆయన చెప్పారు. . ఇప్పటికే వై.యస్.ఆర్ చేయూత క్రింద జిల్లాలో 1,81,790 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.340.85 కోట్లు అందించిన సంగతిని శాసనసభాపతి గుర్తుచేసారు. ఈ సమావేశంలో మాజీమంత్రి డా. కిల్లి కృపారాణి తదితరులు పాల్గొన్నారు.

'మన ఆరోగ్యం మన చేతుల్లోనే' పుస్తకావిష్కరణ

ఆరోపించారు. రాజధాని అంశం రాష్ట్రాల పరిధిలోనే ఉందని కేంద్రం చెప్పిందని గుర్తు చేశారు. చంద్రబాబు ట్రాప్‌లో పడి పవన్ కళ్యాణ్ అమరావతిపై ప్రేమ కనబరుస్తున్నారని అన్నారు. 13 జిల్లాల ప్రజలు కలిసి ఉండాలన్న ఉద్దేశంతోనే సీఎం జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానులు ప్రతిపాదన చేసినట్టు చెప్పారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతూ జూమ్ ద్వారా ప్రజలలో చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. కాగా ఈ కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాస్, విశాఖ ఎంపీ ఎన్వీవి సత్యనారాయణ, అనకాపల్లి ఎంపీ సత్యవతి, ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యేలు గొల్ల బాబూరావు, అదీప్ రాజు, తిప్పల నాగిరెడ్డి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నార్త్ కన్వీనర్ కేకే రాజు, నగర కన్వీనర్ వంశీ కృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో నిజాలు నిగ్గు తేలుస్తాం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంతర్వేది ఘటనపై సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. శుక్రవారం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా పోలీస్ పాసింగ్ పెరేడ్‌లో సుచరిత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కరోనా వైరస్‌పై సమరంలో పోలీసులు కీలకంగా పనిచేశారని తెలిపారు. వారి కోసం హెల్త్ క్యాంప్‌లు పెడుతున్నామని, దేశంలోనే తొలి సారిగా పోలీసులకు వీక్లీ ఆఫ్‌లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. ఏపీ పోలీసులు దేశ వ్యాప్తంగా మన్ననలు పొందుతున్నారని చెప్పారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అమరులైన 50 లక్షల మంది పోలీసులకు భీమా కల్పించడం జరిగిందన్నారు.

స్టార్టప్ ఎకోసిస్టంలో ఏపీకి తొలి ర్యాంక్

ర్యాంకుల్లో ఏపీ అద్భుత సామర్థ్యం కనబరిచి తొలి స్థానం దక్కించుకుంది. స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో స్వతంత్ర నిపుణులతో కూడిన ఎవల్యూషన్ కమిటీ వివిధ ప్రామాణికాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం స్టార్టప్ ఎకోసిస్టమ్ ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. ఇక అత్యుత్తమ సామర్థ్యం కనబరిచిన విభాగంలో గుజరాత్ తొలి స్థానంలో నిలవగా, అగ్రశ్రేణి సామర్థ్యం కనబరిచిన రాష్ట్రాల్లో కర్ణాటక, కేరళ తొలి రెండు స్థానాలను దక్కించుకున్నాయి. అస్పైరింగ్ లీడర్స్ విభాగంలో హరియాణ, జార?ండ్, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్‌లు నిలిచాయి. బిహార్, మహారాష్ట్ర, ఒడిషా, రాజస్తాన్, చండీగఢ్‌లు అస్పైరింగ్ లీడర్స్ విభాగంలో చోటుదక్కించుకున్నాయి. స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను మెరుగుపరిచేందుకు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు క్రియాశీలకంగా వ్యవహరించేలా ఆరోగ్యకర పోటీని పెంచే ఉద్దేశంతో స్టార్టప్ ర్యాంకింగ్స్ రెండో ఎడిషన్‌ను పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య శాఖ చేపట్టిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పేర్కొంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు స్టార్టప్‌ల ప్రోత్సాహానికి సహకారం, సమన్వయంతో పాటు పోటీతత్వంతో కృషి చేస్తున్నారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. మన స్టార్టప్‌లు అద్భుత ఆలోచనలు, సమస్యలకు మెరుగైన పరిష్కారంతో ముందుకొస్తున్నాయని, ఆన్‌లైన్ టీచింగ్ స్టార్టప్‌లు విస్తృత సేవలతో భారత్‌కు గర్వకారణంగా నిలిచాయని వ్యాఖ్యానించారు.

భీమిలిలో వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు

భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళ స్వావలంబన, సాధికారత అభ్యున్నతికి ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి శుక్రవారం లాంఛనంగా వీడియోకాన్ఫెరెన్సు ద్వారా ప్రారంభించారు. ఈ శుభ సందర్భంగా శుక్రవారం జివిఎంసి భీమిలి జోన్ మూడవ వార్డు అన్ని సచివాలయంలో అలాగే జోనల్ కార్యాలయం లో డ్వాక్రా సంఘాల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినంధనలు తెలుపుతూ వారోత్సవాలు జరుపుకున్నారు. వై ఎస్ ఆర్ ఆసరాలో 87 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు తొలివిడతగా 6,792 కోట్లు వారి యొక్క పొదుపు సంఘాల ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా. భీమిలి జీవీఎంసీ 3వ వార్డు వైసీపీ కార్పోరేట్ అభ్యర్థిని మైలపల్లి భారతి షణ్ముఖ రావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండో ఏడాది నుంచి డ్వాక్రా మహిళలకు వై.యస్.ఆర్ ఆసరా పథకాన్ని తీసుకొస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పి నట్లుగానే ఇవాళ వై.యస్.ఆర్ ఆసరా పథకానికి శ్రీకారం చుట్టారని, ఇచ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ నాలుగు విడత లుగా చేస్తానని చెప్పి తొలివిడతగా శుక్రవారం రుణమాఫీకి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యమానికి ఆర్డీవో కిషోర్, తాసిల్దార్ వెంకట ఈశ్వరరావు, జోనల్ కమిషనర్ గోవిందరావు, టిపిఆర్ఓ శ్రీనివాస రావు, నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు, అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు, బోని సంజీవరావు,డింగి దుర్గా రెడ్డి వ,బోని శ్రీను, ఆర్పిలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

సచివాలయంలో వైఎస్ఆర్ ఆసరా ప్రారంభం

కంచరపాలెం : వై.ఎస్ .ఆర్ ఆసరా మొదటి విడత కార్యక్రమాన్ని ముక్య మంత్రి వై.ఎస్ .జగన్ ప్రారంబిస్తున్న నేపథ్యంలో డ్వాక్రా మహిళలు కార్యక్రమాన్ని తిలకించేందుకు సంబందిత సచివాలయ కార్యాలయాలకు చేరు కున్నారు.

ఈమేరకు జీవీఎంసీ 53 వ వార్డు నరేంద్ర నగర్ 296 సచివాలయం కార్యల యంలో శుక్రవారం ఉదయం కంప్యూటర్ స్క్రీన్ పై ప్రత్యేక ప్రసారాన్ని డ్వాక్రా మహిళలు వీక్షించే విదంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. డ్వాక్రా మహిళల లకు మొదటి విడత వారి పొదుపు ఖాతాల్లో నగదు జమచేయడం జరుగుతుందని ఆర్ .పి లు ఇంద్రలత , ఎం .సుజాత వివరించారు.

కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ శివ ప్రవీణ, మహిళా పోలీస్ స్వప్న , వెల్ఫర్ కార్యదర్శి వెంకట రమణ, శానిటేషన్ కార్యదర్శి ఎం .సంతోష్ , ప్లానింగ్ కార్యదర్శి రాజ్ కుమార్ పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గున్నారు.

2021 స్వచ్ఛ సర్వేక్షణ్ నివాసిత సంక్షేమ సంఘాల సహకారమే కీలకం

- అదనపు కమిషనర్ డా. వి.సన్యాసిరావు

విశాఖపట్నం :- అంచలంచెలుగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సుందరంగా, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుటకు గాను 2021వ సంవత్సరంలో జరుగబోయే స్వచ్ఛ సర్వేక్షణ్ కు నివాసిత సంక్షేమ సంఘాల సహకారం చాలా ముఖ్య భూమిక పోషించాలని అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు పేర్కొన్నారు. కమిషనర్ డా. జి. సృజన ఆదేశాల మేరకు, విశాఖనగరంలోగల నివాసిత సంక్షేమ సంఘాల ప్రతినిధులతో స్వచ్ఛ్ సర్వేక్షన్ -2021 కార్యక్రమాలపై సోమవారం గూగుల్ మీట్ అంతర్జాలం ద్వారా అదనపు కమిషనర్ డా. వి. సన్యాసి రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ మాట్లాడుతూ జరగనున్న స్వచ్ఛ సర్వేక్షణ్-2021 సర్వే అంశాలపై స్వచ్ఛ భారత్ మిషన్ విధి విధానాలను రూపొందించినదని ముఖ్యంగా నివాసిత సంక్షేమ సంఘాలు చేపట్టవలసిన

కార్యక్రమాలపై విశాఖనగరం ఉత్తమ స్థానం సాధించగలదని అందుకు ప్రతీ ఆర్.డబ్ల్యూ.ఏలు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతీ వార్డులో తప్పనిసరిగా ప్రతీ ఇంటినుండి చెత్త విభజన, సేకరణ జరగాలని మరియు తడి చెత్త నుండి ఎరువును తయారు చేయుటకు సహకరించాలన్నారు. ఈ సంవత్సరం, గార్బేజ్ ఫ్రీ సిటీ 3 - స్టార్ రేటింగ్ వచ్చిందని, జరగబోయే స్వచ్ఛ సర్వేక్షణ్-2021నకు మన నగరానికి తప్పనిసరిగా 5 - స్టార్ రేటింగ్ రావడానికి ఆర్. డబ్ల్యూ.ఏ. ల సహకారంతో జి.వి.ఎం.సి. కృషి చేస్తుందన్నారు ఆర్. డబ్ల్యూ.ఏ లు, బల్క్ వేస్ట్ జెనరేటర్లు తడి చెత్తనుండి ఆన్ సైట్ కంపోస్టింగు తప్పనిసరిగా చెయ్యాలని తెలిపారు. ప్రతీ ఇంటి నుండి చెత్తను సేకరించుటకు 50 రూపాయలు యూజర్ చార్జీలు వసూలు చేస్తుందని అందుకు ఆర్. డబ్ల్యూ.ఏ. లు సహకరించాలన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలకాలని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. జరనున్న స్వచ్ఛ సర్వేక్షణ్-2021 ప్రజల భాగస్వామ్యం ముఖ్య భూమికను, స్వచ్ఛ భారత్ మిషన్ ప్రామాణికాలలో ఈ భాగస్వామ్యానికి 1800 మార్కులు ఉంటాయని, సర్వే జరుగుతున్నందులకు బృందానికి ప్రజలు నగర అభివృద్ధి దృష్ట్యా సిటిజెన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, 1969 నంబరుకు మిస్డ్ కాల్ ద్వారా, My.Gov.వెబ్ సైట్ ద్వారా, స్వచ్ఛతా ఆప్ ద్వారా, అవుట్ బౌండ్ కాల్స్ ద్వారా, సర్వేబృందం అడిగిన ప్రశ్నలకు సానుకూల సమాధానాలు అందించాలన్నారు. ఆర్.డబ్ల్యూ.ఏ. లు స్వచ్ఛ సర్వేక్షణ్-2021లో చెపాటైనా ప్రచారకార్య క్రమాలు, అవగాహన కార్యక్రమాలు ఎస్బిఎం పోర్టల్ లో (అప్లోడ్) పొందుపర్చాలన్నారు.

57వ వార్డులో వైఎస్ ఆర్ ఆసరా సంబరాలు

కంచరపాలెం : డ్వాక్రా అక్క చెల్లెమ్మలు వైసీపీ ప్రభుత్వం మొదటి దప 5 కోట్లు పైన రుణం మాపి చేసినందుకు 57వ వార్డులో డ్వాక్ర మహిళలు సంబరాలు చేసుకుంటున్నారని వైసీపీ 57వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ముర్రువాణి నానాజీ అన్నారు. ఈమేరకు అసవాని పాలెం లో దుర్గపురం సిధార్ధ నగర్ తుమ్మడపాలెం శ్యామ్ నగర్ సుభాష్ నగర్ తదితర ప్రాంతల్లో సచివాలయం కార్యాలయాల వద్ద శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి డ్వాక్ర మహిళలు క్షిరాభిషేకం చేసారు .

కార్యక్రమంలో పాల్గున్న ముర్రువాణి నానాజీ ఎన్నికల వేల పార్టీ మేనిపెస్టో లో ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముక్యమంత్రి వైఎస్ జగన్ కె దక్కుతుందన్నారు . కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తో పాటుగా పెద్ద సంఖ్యలో డ్వాక్ర మహిళలు పాల్గున్నారు .

వ్యక్తిగత శుభ్రత తో సీజనల్ వ్యాధుల నివారణ సాధ్యం

కంచరపాలెం : వ్యక్తి గత శుభ్రత తో సిజన్ వ్యాధుల నివారణ సాద్య మని జీవీఎంసీ 53 వ వార్డు శానిటరీ ఇనస్పెక్టర్ రమణ పెర్కొన్నారు. ఈమేరకు నరేంద్ర నగర్ 296 సచివాలయం కార్యలయం ఆవరణలో శుక్రవారం ఉదయం స్థానికులకు సిజన్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ అవగహన కల్పించారు. ఈసందర్భంగా కొన్ని సూచనలు చేసారు. ముక్యంగా పరిశరాలు ఎప్పటికప్పుడు శుభ్ర పరచుకోవాలని, ఇంటి ఆవరణలో వెలుపల నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అదే విదంగా వ్యక్తి గత శుభ్రత పాటించడం ద్వార వ్యాదులు సోకకుండ ఉండొచ్చని సూచించారు.

కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ శివ ప్రవీణ, మహిళా పోలీస్ స్వప్న , వెల్ఫర్ కార్యదర్శి వెంకట రమణ, శానిటేషన్ కార్యదర్శి ఎం . సంతోష్ , ప్లానింగ్ కార్యదర్శి రాజ్ కుమార్ పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గున్నారు.

ఈనెల 13న సర్వమత ప్రార్థనలు

విశాఖపట్నం : మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతికి సంతాపంగా ఈనెల 13న సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరవ ప్రకాశరావు, జిల్లా గౌరవ కార్యదర్శి పి.సుశీల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రణబ్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు జాతీయ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ గౌరవ అధ్యక్షుడిగా సంస్థ అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. నక్కవాని పాలెం శ్రీశారద విద్యా నిలయం ఆవరణలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా శాఖ తరపున ఈ కార్య క్రమం చేపట్ట నున్నట్లు చెప్పారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు

మధురవాడ : పథకాలను అమలుచేయడంలో తనదైన శైలిలో దూసుకుపోతున్న ఏపి సీఎం జగన్ శుక్రవారం క్యాంపు కార్యాలయం నుండి నవరత్నాలు లో భాగంగా వైస్సార్ ఆసరా పథకాన్ని ప్రారంభించారు. ఈయొక్క పథకం తొలివిడత ద్వారా రాష్ట్రం లోని 8.71లక్షలు స్వయం సహాయక సంఘాలు ద్వారా మహిళకు లబ్ది చేకూరుతుంది. ఈ సందర్భంగా జోన్ 1 పరిధి 5 వ వార్డ్ మారికవలస లో వైసీపీ సీనియర్ నాయకులు విశాఖ పార్లమెంట్ జిల్లా కార్యదర్శి జె.ఎస్.రెడ్డి ఆధ్వర్యంలో ఈ పథకం ద్వారా లబ్ది పొందిన డ్వాక్రా సంఘాల మహిళలు జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం అయన మాట్లాడుతూ సీఎం జగన్ నవరత్నాల్లో భాగంగా హామీ ఇచ్చినా ప్రతి యొక్క అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో వైసీపీ యువ నాయకులు తోట నరేంద్ర, ఉప్పాడ శివారెడ్డి, మరియు 5వ వార్డ్ వైసీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాకి.నాగేశ్వరావు, కొల్లూరు.నారాయణ మూర్తి,బైరెడ్ల రఘు, ఎచ్చర్ల వర్మ వైసీపీ 5వ వార్డ్ మహిళా నాయకురాలు బోర సుజాత, మిత్తన రవణమ్మ సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ సెక్రటరీ సి.హెచ్.రంజిత్ బాబు, అడ్మిన్ సెక్రటరీ బి.చిరంజీవి, వీఆర్ఓ.బి. కల్పనా, మహిళా పోలీస్ సి.హెచ్.లీలా, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న వైసీపీ ప్రభుత్వం

ఆనందోత్సవాలతో మహిళలు : కొటాన రాము

సబ్బవరం : సబ్బవరం మండలంలోని ఆదిరెడ్డిపాలెం గ్రామంలో సచివాలయంలో ఆనందోత్సవాలతో జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సమావేశానికి బీసీ సెల్ అధ్యక్షులు కొఠాన్ రాము పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారు ఎన్నికల ముందు మన ముఖ్యమంత్రి జగన్ డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామన్నారు హామీలను నెరవ్టెర్చిన ఘనుడు మన జగనన్న పరిపాలనా రంగంలోనె కాకుండా అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేశారన్నారు పరిణితి చెందిన రాజకీయ నాయకుని వలె పరిపాలన సాగిస్తున్న మన జగనన్న వైసీపీ ప్రభుత్వం చేస్తున్న పరిపాలన చూసి ఓర్వలేక కొందరు రాజకీయ దురుద్దేశంతో అడ్డు పడుతున్నారని ఆయన ఆరోపించారు.

ఆదిరెడ్డిపాలెం గ్రామంలో 29 గ్రూపులో గాను 9380000 నాలుగు విడుదల గాను మొదటి విడతగా 24 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గొంప్పదేముడు ,బైలపూడి దేముడు, కొటానకొటయ్య, కొటాన కృష్ణ, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్డీఐ ఉద్యోగికి జాతీయ పురస్కారం

విశాఖపట్నం : హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారిచే ఆరిలోవలో నిర్వహింపబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ సీనియర్ మేనేజర్ పల్లి శ్రీనివాస రావుకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారి "కౌశల్ ఆచార్య" పురస్కారం వరించింది. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆ శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే ఈ అవార్డును ప్రదానం చేశారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకంలో హైడ్రోకార్బన్ రంగంలో విభిన్న నైపుణ్యాభివృద్ధి కోర్సులలో ప్రధాన శిక్షకునిగా అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను 2020 సంవత్సరానికి ఈ జాతీయ పురస్కారం కొరకు శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ సహోద్యోగులు, సిబ్బంది తమ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తీసిన కొన్ని చిత్రాలను జతపరచు చున్నాము.

అంతర్వేది ఘటన పై వినతి పత్రం

భీమునిపట్నం : తూర్పు గోదావరి జిల్లా అంతర్వేది పుణ్యక్షేత్రం శ్రీ నరసింహ స్వామి రదం కాల్చి వేత పై సమగ్ర విచారణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఆనంద గిరి స్వామి ఆద్వర్యంలో శుక్రవారం భీమిలి మండల తాశీల్దార్. కు వినతి పత్రం అందజేశారు. ఈసంధ్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంకి సంబం ధించిన పురాతన రథాన్ని తగులబెట్టే విధానం చూస్తే హిందువుల యొక్క మనోభావాలను దెబ్బ తీసేవిధంగా ఉన్నాయని, ఎవరైతే దీనికి కారకులో దర్యాప్తు చేసి ఎంతటి వారినైనా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని అప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, గాడు నారాయణప్పడు ముల్లయ్య, దుర్గా ప్రసాద్, ముమ్మడిశెట్టి ఆదిత్య, భీమిలి డివిజన్ మూడవ వార్డ్ బిజేపి నాయుకులు పాల్గొన్నారు.

'జగనన్న ఆసరా.. అక్కచెల్లెమ్మలకు 'కొండంత ఆర్థిక భరోసా'

వైసీపీ మాజీ నగర యువజన అధ్యక్షుడు విల్లూరి భాస్కరరావు

- సీఎం జగన్ చిత్రపటానికి..'క్షీరాభిషేకం' - జగనన్నకు జేజేలు పలుకుతూ.. అక్కా చెల్లెమ్మలు ర్యాలీ..

- భారీగా సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం : 'జగనన్న ఆసరా'.. అక్క చెల్లెమ్మలకు.. 'కొండంత ఆర్థిక భరోసా' అందించిందని.. వైసిపి మాజీ నగర యువజన అధ్యక్షుడు, ప్రముఖ సంఘ సేవకులు విల్లూరి భాస్కర రావు వ్యాఖ్యానించారు. సీఎం జగన్ మహిళలకు ఖాతాల్లో నగదు జమ చేసిన సందర్భంగా.. విల్లూరి భారీగా సేవా కార్య క్రమాలు నిర్వహించారు.

పాప హోమ్ చిన్నారు లకు భోజనాలు నిరుపేద వృద్ధులకు.. నూతన వస్త్రాలు, పండ్లు, రొట్టెలు, భోజనాలు అందజేశారు. భాస్కరరావు ఆధ్వర్యంలో.. జగనన్నకు జేజేలు పలుకుతూ 35 వ వార్డులో అక్క చెల్లెమ్మలు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్వర్గీయ వైఎస్ శిలా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. "రాజన్న రాజ్యం" జగనన్నతోనే.. సాధ్యమైందని విల్లూరి కొనియాడారు. సీఎం జగన్ మహిళా పక్షపాతి అని ప్రశంసించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా.. సంక్షేమ పథకాలతో... ఆయన "పేద ప్రజల ఆశాజ్యోతి" గా మారారని కొనియాడారు.. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయభాను సంపాదకీయం

ప్రజా శ్రేయస్సుకే భూ సంస్కరణలు

తమిళంలో ఒక రామాయణం వుందట. ఆ రామాయణం రచించిన కవిఒక చక్కని మాట రాశాడట. ఒక చిన్న రైతు తన భూమిని ఎంత బాగా రక్షించుకొంటాడో అట్లాగే దశరథ మహారాజు తన రాజ్యాన్ని చూచుకొనేవాడు అని ఒక ఉపమానం ఇచ్చాడు. అందుకని భూ సంస్కరణలకు బీజారోపణ రామాయణ కాలంలోనే జరిగిందని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఒక చిన్నరైతు వ్యక్తిగత శ్రద్ధాసక్తులతో తన చిన్న కమతాన్ని ఎంత జాగ్రత్తగా చూసుకోవడానికి వీలవుతుందో జమీందార్లకు, పెద్ద భూ స్వాములకు వీలు కాదు. భూకమతాలు ఎంత వుండాలి. పరిమితి ఎంత వుండాలి? ఎంత ఆదాయం అందులో వచ్చేటువంటిదిగా వుండాలి? దానిపైన మనం ఏయే ఆంక్షలు విధించాలి? ఇంకా ఏమేమి నియమావళి తేవాలి? యావదాంధ్ర దేశంలో ఇంటింటా, ఊరూరా భూమి వున్నవారికి, లేనివారికి, కొద్దిగా ఉన్నవారికి, గొప్పగా ఉన్నవారికి అందరికీ ఏదో ఒక రకమైన ఉత్సాహాన్ని, ఒక విధమైన ఆందోళనను రెండింటినీ కలిగిస్తున్న ఈ సమస్య, ఏదో ముఖ్యమంత్రి తనింట్లో కూర్చుని, తన ఆఫీసులో కూర్చుని తలుపులు బిగించుకొని తయారు చేసినటువంటి చట్టం వల్ల తేలిపోయేది కాదు. వేలాది, లక్షలాది జనానీకాన్ని ఇంత ఉత్సాహవంతులను చేసినటువంటిది. ఇందరు ఇంటింటా చర్చించుకుంటున్నటువంటి సమస్యపైన ఒక చట్టం చేయాలంటే దానికి ఒక రాష్ట్రవ్యాప్తమైనటువంటి 'డయలాగ్' అవసరం, ఒక చర్చ అవసరం.

కాలయాపన వల్ల ప్రమాదం: కానీ ఇందులో ఒక బాధ వుంది. మనమందరమూ చర్చించుకుంటూ వుంటే జాగ్రత్తపడేవాళ్ళు జాగ్రత్తపడుతూ వున్నారు. పంజాబులో అక్కడి ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పినారు మొన్న. ఏమంటే, అంతా వేరే వేరే పేర్లపైన భూములన్నీ వ్రాసుకుంటే, పంపిణీ ఎంక్వయిరీ చేయడానికి పోతే కొన్ని పేర్లు దొరికినాయట. ఆ పేర్లు గల వ్యక్తులు ఆ వూరిలోనే లేరు. అరే! ఈ పేరుగలవారు పక్క వూరిలో ఏమైనా వున్నారా? అని బాగా తరచి తరచి పరిశీలిస్తే చివరకు తేలిందేమంటే, ఆ యజమానిగారి పెంపుడు కుక్క పేరు 'కల్లూ' అనివుంటే ఆ కల్లూ పేరు వ్రాశేశారన్న మాట! మనుషుల పట్టాలు పోయినాయి కాని పిల్లులకు, కుక్కలకు పట్టాదారి అనేటువంటిది కల్పించి ఈ విధంగా పంచుకోవడం జరిగింది. భారతదేశం అంతటా జరిగింది. ఆంధ్రదేశంలో కూడా జరిగింది. అందులో ఏలాంటి సందేహమూ లేదు. ఇదివరకు జరిగినదానిని ఏమి చేయాలో, దాన్ని ఎలా రద్దు చేయడమో అనేదానిని గురించి చట్టంలో వేసుకున్నాము గాని, ఈ చట్టాన్ని గురించి మనం ఆలోచించిన కొద్దీ ఇది గండి పెట్టుకొనిపోతూ వుంటే, మనం గండి బాగుచేసేలోపల చెరువులో నీరు లేకుండా పోతుంది! అందుకని మనం ఏం చేయాలంటే, గండిపోయిన తర్వాత, రింగ్ బండ్ అని మొదలేస్తాం. దీన్నే పురికట్ట అంటారు తెలంగాణలో. కొద్దినీళ్ళయినా నిలిపి ఒక పంటయినా దక్కించుకోవడానికి. కొంత భూమి అయినా ఆగాలని వేసినటువంటి పురికట్ట వంటిది ఈ ఆర్డినెన్స్. ఇది అసలు ముఖ్యంగా తరువాత జరుగబో యేటు వంటి దానికి మనం ఇచ్చినటువంటి సపోర్టు అని చెబుతున్నాను. మీరు ఎన్ని చట్టాలు చేస్తే మాత్రం ఏమిటి? చట్టాలు చేసే లోపల, మరి వీళ్ళంతా ఎక్కడిదక్కడ సర్దుబాటు చేసుకున్న తర్వాత మనం చట్టం అమలు చేయడానికి ఏమీ దొరక్కపోతే ఎలా?

1961లో మొట్టమొదటిసారిగా భూ కమతాల మీద, గరిష్ట పరిమితి చట్టం వచ్చిననాడు ఎవ్వరికీ చీమకుట్టినట్టుగా కూడా లేదు. అప్పుడు ఆంధ్రప్రదేశంలో సభలు లేవు, చర్చావేది కలు లేవు, ఏమీ లేవు. చల్లగా ఏదో చేసేశారు. అందరూ మరచిపోయారు. దాన్ని గురించి పట్టించుకున్నవాళ్ళు లేరు.

ఇప్పుడే ఎవరో అడిగారు, మీకు ఎంత మిగులు భూమి వస్తుంది అని. ఈ ఆర్డినెన్స్ గనుక రాకపోతే వెంటనే జవాబు చెప్పి వుండేవాణ్ణి-సున్నా అని. ఆర్డినెన్స్ వచ్చింది కాబట్టి సందేహిస్తున్నాను. ఎంత భూమి వస్తుందో లెక్కలు వేసి చెప్పమని అధికారులకు చెప్పినాము. వారు తప్పకుండా చెబుతారు. బహుశా ఏ రాష్ట్రములోనైనా, నీ మిగులు భూమి ఎంత అని అడుగుతే, గుండె మీద చెయ్యి వేసుకొని కచ్చితంగా చెప్పగలిగిన ముఖ్యమంత్రి ఎవరైనా వున్నారంటే అది ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రమే అని చెప్పగలుగుతారు.

అంతర్వేది ఘటనపై సిబిఐ దర్యాపును స్వాగతిస్తున్నాం

- ఏ మతస్తుల మనోభావాలను దెబ్బ తీయరాదు
- మహా స్వామి స్వరూపానందేంద్ర సూచనలు, సలహాలు తీసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు

విశాఖసిటీ : అంతర్వేది ఘటనపై రాష్ట్రప్రభుత్వం సిబిఐ దర్యాప్తు కోరడాన్ని స్వాగతిస్తున్నామని విశాఖ కాంగ్రెస్ నగరాధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.సిబిఐ దర్యాప్తు తో సరిపెట్టకుండా భవిష్యత్తులో ఏ మతస్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.సిబిఐ అంతర్వేది ఘటనకు పరిమితం కాకుండా పిఠాపురం దేవతావిగ్రహాల ధ్వంసం,బిట్రగుంట లో రథం ధ్వంసం పై కూడా దర్యాప్తు చెయ్యాలని సంకు కోరారు.హిందూ మతపెద్దలు,పీఠాధిపతుల సూచలనను,సలహాలను తీసుకొని హిందూ దేవాలయాల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సంకు వెంకటేశ్వరరావు కోరారు.గత కొంతకాలంగా హిందూ దేవాలయాల పై జరుగుతున్న దాడులను విశాఖ శారదాపీఠాధిపతి స్వామి స్వరూపానంద కూడా ఖండించారని,స్వామి స్వరూపానంద వంటి మహనీయుల సూచనలు సలహాలు పరిగణలోనికి తీసుకోవాలని సంకు కోరారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి హిందూమతస్తులు అనేక అపోహలకు గురవుతున్నారని,ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకొని వారి భయాందోళనలను,అపోహలను తొలగించాలని సంకు డిమాండ్ చేసారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని సంకు వెంకటేశ్వర రావు కోరారు.

ఎపిఇపిడిసిఎల్ కొత్త లోగో ఆవిష్కరణ

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఎపిఇపిడిసిఎల్) కొత్త లోగోను శుక్రవారం సంస్థ కార్పోరేట్ కార్యాలయంలో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నాగలక్ష్మి, డైరెక్టర్ ప్రాజెక్ట్ కె.రాజబాపయ్య, డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్ ప్రసాద్, హెస్ఆర్డి సిపిఎం పి.వి.వి.సత్యనారాయణ, హెస్ఆర్డి జిఎం ఎం.వై.కోటేశ్వర రావు, ఐటి జిఎం సి.శ్రీనివాసమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతు సంస్థ కార్యకలాపాలన్నీ ఇకనుంచి కొత్త లోగోతో కొనసాగుతాయన్నారు.

నాణ్యత నమ్మకమే వ్యాపారానికి పెట్టుబడి

- ఆదిత్య చికెన్ సెంటర్ను ప్రారంభించిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు సనపల బంగారు రాజు

మాధవధార : ఆదిత్య హోల్సేల్ అండ్ రిటైల్ చికెన్ సెంటర్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు సనపల బంగారు రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన చికెన్ ను అందించాలని కోరారు. ఆదిత్య చికెన్ సెంటర్ నిర్వాహకులు సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం చికెన్ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. అతి తక్కువ ధరలకే ప్రజలకు చికెన్ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూన వెంకట రావు పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

సమకాలీనం

'మహిమలు'

చతుర్ధశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కొరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్

పంచాంగం

మాసం : భాద్రపద; తిథి : దశమి రా.11.18; ఆర్ద్ర ప.12.53; రా.వ.1.07ల 2.45.	శనివారం 12-09-2020

మేషం : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

వృషభం : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

మిధునం : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

కర్కాటకం : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

సింహం : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

కన్య : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

తుల : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

వృశ్చికం : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతరతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

ధనుస్సు : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

మకరం : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

కుంభం : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావ లసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

మీనం : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

చంద్రబాబు డ్వాక్రా మహిళలని మోసం చేశారు

వైఎస్సార్ ఆసరా ద్వారా 90 లక్షల మందికి మేలు

తాడేపల్లి: 'అంతర్వేదిలో రథం తగలబడిన సంఘటనలో చంద్రబాబు నాయుడు ప్రవేయం ఉంది. గతంలో రైలు దహనం, రాజధాని భూములు తగలబెట్టించిన ఘనత చంద్రబాబుది. సీబీఐ రాష్ట్రానికి రావద్దని జీవో ఇచ్చిన చంద్రబాబు నేడు సీబీఐ విచారణ కోరుతున్నారు. మా చిత్తశుద్ధి నిరూపించుకునేందుకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీబీఐ విచారణకు ఆదేశించారు' అన్నారు నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా. ఆమె శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో వైఎస్సార్ ఆసరా పథకం గురించి మాట్లాడుతూ.. 'డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు నేడు పండగ రోజు. ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా ద్వారా హామీ నిలబెట్టుకున్నారు. మహిళలు కోసం దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండు అడుగులు వేస్తే ఆయన తనయుడు జగన్‌మోహన్ రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేస్తున్నారు. 90 లక్షల మందికి వైఎస్సార్ ఆసరా ద్వారా మేలు జరిగింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చంద్రబాబులాగా కుంటి సాకులు చెప్పడం జగనన్నకు తెలియదు' అన్నారు రోజా. ఆమె మాట్లాడుతూ.. 'మహిళలు, విద్యార్థులు కోసం సీఎం జగన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టారు. ఆడవారికి అండగా ఉంటున్న ముఖ్యమంత్రికి మహిళలు అందరూ రుణపడి ఉంటారు. మహిళలకు ఇచ్చే ఇళ్ల పట్టాలను టీడీపీ నేతలు అడ్డుకున్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబు మహిళలను మోసం చేశారు. ప్రజలను తమ సొంత కుటుంబ సభ్యులుగా జగన్‌మోహన్ రెడ్డి భావిస్తున్నారు. దళిత మహిళను హోమ్ మంత్రి, ఎస్టీ మహిళను డిప్యూటీ సీఎం చేసిన ఘనత జగనన్నకు దక్కుతుంది. నామినేటెడ్ పనులు, పదవుల్లో 50 శాతం మహిళలకు అవకాశం కల్పించారు. స్త్రీల ఆకాంక్ష మేరకు మద్యపాన నిషేధాన్ని దశల వారిగా అమలు చేస్తున్నారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తున్నారు. ఆడవారి కోసం చంద్రబాబు ఒక మంచి పథకం కూడా ప్రవేశ పెట్టలేదు. వైఎస్సార్ ఆసరా మీద చంద్రబాబు నిందలు వేస్తున్నారు. కులాలు, మతాలకు అతీతంగా సీఎం జగన్ సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నారు' అని ప్రశంసలు కురిపించారు.

జ్యూట్ మిల్లు ఒప్పందం కార్మికులకు సమ్మతమే స్పష్టం చేసిన కార్మిక సంఘాల నాయకులు

విశాఖపట్నం, : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జూట్ మిల్లు కార్మికులు, యాజమాన్యంతో జరిగిన చర్చలలో తీసుకున్న నిర్ణయాల పట్ల చిట్టివలస జూట్ మిల్ కార్మికులందరూ సంతోషంగా ఉన్నారని 4 కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం సర్క్యూట్ హౌస్ లో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కార్మిక సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఒక ఇంగ్లీషు దినపత్రికలో కార్మికులు అసంతృప్తితో ఉన్నారని వచ్చిన వార్తను మంత్రి వారి దృష్టికి తీసుకురాగా ఐ ఎన్ టి యు సి, కాంగ్రెస్ కార్మిక సంఘం,ఏ ఐ టి యు సి, టి ఎన్ టి యు సి నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. మంత్రి సమక్షంలో జరిగిన ఒప్పందం కార్మికులందరికీ సమ్మతమేనని వారు తెలిపారు. కార్మికులకు మేలు జరుగుతున్న విషయాన్ని జీర్ణించుకోలేక కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం కారణంగా ఇప్పటికే కార్మికులు ఎంతో నష్టపోయారన్నారు. లాకౌట్ అయిన దగ్గర నుండి పోరాటాలు చేసిన కార్మికులందరూ ఒప్పందాన్ని స్వాగతించారని తెలిపారు. జూట్ మిల్లు కార్మికుల కష్టనష్టాలు, బాధలు అన్నీ మంత్రి శ్రీనివాసరావు గారికి పూర్తిగా తెలుసునని, లాకౌట్ సమయంలో ఆయన భీమిలి శాసన సభ్యులుగా ఉన్నారని గుర్తు చేశారు. ఎక్కడా లేని విధంగా అప్రెంటిస్ కార్మికులకు కూడా రూ.10 వేలు నష్టపరిహారం ప్రకటించారని, సుమారు 6,300 మంది కార్మికులకు రూ.25 కోట్లు మంజూరు చేయడం పట్ల తామందరమూ ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. నష్టపరిహారాన్ని ప్రతి ఒక్క కార్మికులకు అందేలా కృషి చేస్తామని వారు చెప్పారు. ఐ ఎన్ టి యు సి తరుపున జీరు వెంకటరెడ్డి, చిల్ల వెంకటరమణ, కాంగ్రెస్ కార్మిక సంఘం తరపున దల్లి అప్పలరెడ్డి, ఎస్.ఈశ్వరరావు, సిహెచ్.ఆదినారాయణ, ఏఐటియుసి తరపున కొండపు ఈశ్వరరావు, చిల్ల అప్పలసూరి, టిఎన్ టియుసి తరుపున సాడి అచ్చారావు, మద్దిల దేవుళ్ళు, నరవ రామారావు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా పథకం తో మహిళలకు మరింత ప్రోత్సాహం

సీతమ్మధార : వైయస్సార్ ఆసరా వార్షికోత్సవాలు ఘనంగా జరపాలని వైకాపా ఉత్తర నియోజవర్గ సమన్వయకర్త కే కే రాజు ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ మహిళ సాధికారత కోసం ప్రభుత్వం తలపెట్టిన వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని 24 వ వార్డు లో అన్ని సచివాలయంలో లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వైయస్సార్సీపి నార్త్ మహిళా ఇన్చార్జ్, 24 వ వైయస్సార్ సిపి కార్పొరేటర్ అభ్యర్థిని సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి సచివాలయంలో వైయస్సార్ ఆసరా పథకం ప్రారంభించి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మహిళలందరూ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వార్షికోత్సవాలు జరుపుకున్నారు. 24వ వార్డ్ లో నక్కవానిపాలెం రేసువాని పాలెం, క్రాంతి నగర్, వినాయక్ నగర్, తులసి పేట, రామాటాకీస్,

గాంధీనగర్, పి&టీ కాలనీ డ్వాక్రా మహిళా పొదుపు సంఘాలకు జగన్ మోహన్ రెడ్డి నేటి ఆసరా పథకం ద్వారా సుమారు 4 కోట్ల 89 లక్షల 85206 రూపాయలు మొత్తం రుణమాఫీ చేయగా నేడు మొదటి విడత సొమ్మును కోటి22 లక్షల 46 వేల 301 రూపాయలను 24వ వార్డు డ్వాక్రా మరియు కళిజం గ్రూపులో మహిళలు లకు సొమ్ము జమ అవుతుంది

మహిళలందరూ సంతోషంతో జగన్మోహన్ రెడ్డికి రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయి రెడ్డి కి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజుకు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్రామ గ్రామాన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మహిళల నీరాజనాలు

- అడ్డూరు లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకాలు

అడ్డూరు లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు శరగడం సిమ్మి నాయుడు

చోడవరం : మండలంలోని గ్రామ గ్రామాన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మహిళలు నీరాజనాలు పలికారు. మండలంలోని అడ్డూరు గ్రామంలో స్థానిక వైసిపి నాయకులు శరగడం సిమ్మి నాయుడు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి స్వయం సహాయక సంఘాల మహిళలచే పాలాభిషేకాలు నిర్వహించి, నీరాజనాలు అందజేశారు. ఈ సందర్భంగా సిమ్మి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అనేక కార్యక్రమాలు చే పడుతున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, ఈ రమేష్, డి రాజు, కే సత్తిబాబు స్థానిక మహిళలు పాల్గొన్నారు. చోడవరం వెలుగు ఏపిఎం ఆదినారాయణ మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పథకం ద్వారా చోడవరం నియోజకవర్గం లోని 5727 స్వయం సహాయక సంఘాలు ద్వారా 61, 374 మహిళలు - 164 కోట్ల 84 లక్షల రూపాయలు లబ్ధి పొందనున్నారు. గోవాడ గ్రామంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జై జగన్ అంటూ నినాదాలు చేశారు. గజపతి నగరం గ్రామంలో వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక మహిళలచే జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చే నెల 4న జరగనున్న సివిల్ సర్వీసెస్ పరీక్ష ఏర్పాట్లు పై

సెంటర్ కో-ఆర్డినేటర్స్, సెంటర్ సూపెర్‌వైజర్స్ తో వీడియో కాన్ఫరెన్స్

విశాఖపట్నం : తే.04.10.2020 ది న జరగనున్న సివిల్ సర్వీసెస్ పరీక్షల ఏర్పాట్లు నిమిత్తము యుపిఎస్‌సి న్యూఢిల్లీ వారు సెంటర్ కో ఆర్డినేటర్స్ మరియు సెంటర్ సూపెర్ వైజర్స్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమావేశము నిర్వహించినారు. కోవిడ్ నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మేరకు సిబ్బందిని నియమించి సివిల్ సర్వీసెస్ పరీక్షలు సజావుగా ఎటువంటి అవాంతరములు లేకుండా జరుగునట్లు చూడవలెనని తగు ఆదేశాలు జారీ చేసినారు. ఈ యొక్క సమావేశము నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణు గోపాల్ రెడ్డి , 1. ఏఎస్, మరియు శ్రీ జిల్లా రెవిన్యూ అధికారి ఎ.ప్రసాద్ పాల్గొని ఈ యొక్క పరీక్షలు పై చేయు ఏర్పాట్లు గూర్చి వారికి తెలియజేయటము జరిగింది. విశాఖపట్నం జిల్లా లో మొత్తము 27 పరీక్షా కేంద్రాలలో 10796 మంది అభ్యర్థులు ఈ యొక్క సివిల్ సర్వీసెస్ పరీక్షకు హాజరగుచున్నారు.

అక్కచెల్లెమ్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- దేవరాపల్లిలో పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ కలెక్టర్ అనిత

- నియోజకవర్గంలో 4848 సంఘాలకు లబ్ధి - మొదటి విడత రూ. 33.53 కోట్ల విడుదల



దేవరాపల్లి : మాడుగుల నియోజకవర్గం లో 6208 స్వయం సహాయక సంఘాల గాను 4848 సంఘాలకు వైయస్సార్ ఆసరా పథకం వచ్చినట్లు మాడుగుల నియోజకవర్గం ప్రత్యేక అధికారి ఏపీ ఐఐసి డిప్యూటీ కలెక్టర్ ఎస్.డి.అనిత శుక్రవారం దేవరాపల్లి వచ్చిన ఆమె స్థానిక స్వయం సహాయక సంఘం కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరా పథకం ఏ పీ ఎం బి. డి. తిలక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రారంభించి నియోజకవర్గంలో 51271 మంది సంఘ సభ్యులకు రూ. 33 కోట్ల 53 లక్షల 23 రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అంద జేశారు. ముందుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం టెలివిజన్ ద్వారా సీఎం ప్రసంగాన్ని సంఘ సభ్యులకు వినిపించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ, దేవరాపల్లి లో 1461 సంఘాల గాను 979 సంఘాలకు పదివేల 277 మంది సంఘ సభ్యులకు మొదటి విడతగా వైయస్సార్ ఆసరా రూ. 5 కోట్ల 65 లక్షల రూపాయలు తమ తమ పొదుపు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే కే. కోటపాడు మండలంలో మొత్తం స్వయం సహాయక సంఘాలు 1604 సంఘాలు ఉండగా అందులో 1401 సంఘాలకు 15204 మంది సంఘ సభ్యులకు మొదటి విడతగా రూ. 10 కోట్ల 93 లక్షలు, అలాగే చీడికాడ మండలానికి సంబంధించి 1300 స్వయం సహాయక సంఘాలు ఉండగా అందులో 1023 సంఘాలకు 10,423 మంది సంఘ సభ్యులకు రూ. 6 కోట్ల 55 లక్షలు, అలాగే మాడుగుల మండలం లో 1843 స్వయం సంఘాల గాను 1445 సంఘాలకు15367 మంది సంఘ సభ్యులకు గాను తొలివిడత రూ. 10 కోట్ల 39 లక్షల రూపాయలు వారి వారి సంఘాల పొదుపు ఖాతాలో సొమ్ము జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కార్యాలయం బయట సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే మండలంలో తెనుగుపూడి, ములకలాపల్లి,వేచలం, తదితర గ్రామాలలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, కర్రి సత్యం, ములకలాపల్లి పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షులు రోగంలి శంకరరావు, నీలిమ వెంకటరావు, రెడ్డి బలరాం, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ డి. అరుణ్ చంద్ర, ఎస్ ఐ పి. నరసింహమూర్తి ఈ ఓ పి ఆర్ డి ఎం. రాధిక, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఏ. నరసమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాగవంశీయుల కు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం

భీమునిపట్నం : నాగవంశీయులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ , శాసన మండలి సభ్యులు జంగా కృష్ణ మూర్తి తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి లకు వినతిపత్రం అందజేసినట్లు విశాఖపట్నం జిల్లా నాగవంశం సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు శ్రీను చెప్పారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నాగ వంశీయులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసు కోవాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశం సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, పద్మనాభం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంటుబోతు రాంబాబు, మొకర అప్పల నాయుడు,కె పి సత్యన్నారాయణ ,మద్దిల వెంకట రమణ,బోని అప్పల నాయుడు, కనకల వెంకట రమణ, బోని సన్యాసినాయుడు ,కరుభుక్త అప్పలనారాయణ నాగవంశీయులు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా పథకం ప్రారంభం

రాలీ చేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరులో శుక్రవారం రైతు భరోసా కేంద్రం వద్ద వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రారంభించారు. ముందుగా డ్వాక్రా మహిళలతో కలిసి టీవీలో ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. అలాగే చీడిపాలెం, సింగవరం రైతు భరోసా కేంద్రాల వద్ద వైయస్సార్ ఆసరా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మేరీరోజ్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 663 గ్రూపులకు గాను 3కోట్ల 14లక్షల 40,571లు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మేరీ రోజు, వెలుగు ఏపిఎం రాజబాబు, వైసిపి మండల నాయకులు బడుగు రమేష్, జల్లి బాబులు, గికీరి చిన్నారావు, బల్ల ప్రసాదు తో పాటు పలువురు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలి

- కొత్తవలస మండల బీజేపీ అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు డిమాండ్

కొత్తవలస : తూర్పుగోదావరి జిల్లాలోగల అంతర్వేది లక్ష్మి నరసింహాస్వామి సన్నిధిలో ఉన్న రథం దగ్ధమైన సంఘటన గురుంచి సిబిఐ విచారణ కోరుతూ, ఈ సందర్భంగా ధర్నా చేసిన హిందూ యువకులను వెంటనే విడుదల చేయాలని కొత్తవలస బీ.జే.పి మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల అప్పారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొత్తవలస జంక్షన్ నుండి ఎమ్.ఆర్.ఓ కార్యాలయం వరకు పార్టీ నాయకులు, వీ.హెచ్.పీ, సేవాభారతి, ధర్మ జాగరణ సమితి సంఘాల సభ్యుల తో ర్యాలీ వెళ్లి ఎమ్ ఆర్ ఓ కి వినతిపత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మన్యం దేముడు, ఎస్.నరసింగ రావు, ఐ.మహేష్ బాబు, ఎం.అప్పరావు, డీఏవీ రమణమూర్తి, పట్నాల శ్రీనివసరావు, చొక్కాకుల జగదీశ్వరి, భాస్కరభట్ల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

47వ వార్డులో ఆసరా వారోత్సవాలు

కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 47 వ వార్డులో కేకే రాజు ఆదేశాలు మేరకు వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. మహిళా సాధికారత కోసం నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వం కొత్తగా తలపెట్టిన వైస్సార్ ఆసరా కార్యక్రమం వార్డులో అన్ని సచివాలయంల్లో డ్వాక్రా మహిళలతో, సచివాలయం సిబ్బంది సహకారంతో లివైస్సార్సీపీ అభ్యర్థి కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 11వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా అత్యంత ఆనందోత్సాహాల నడుమ 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 7 రోజుల పాటు వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేనాపతి అప్పా రావు, కోరిబిల్లి విజయ్, వార్డు సీనియర్ నాయకులు రఘువులు, కర్రి శంకర్, బూత్ ఇంచార్జి సుకుమార్, వసంతాల అప్పారావు, కృపా, కన్వీనర్లు వాసు, సుధ, మొక్క రమణ, గురువోజి, కొట్యాడ గోవింద్ సాయి, యాల్లజీ, సాగర్, బోగిస్వర్ , మూర్తి, జయ, సురేష్,, అనిల్, చందు, రాజు, కనకరాజు, అధిక సంఖ్య లో డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

భీమునిపట్నం : భీమిలి మండలం దాకమర్రి గ్రామం లో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన పాఠకులకు విదితమే. కాగా అగ్ని ప్రమాదంలో ఆస్థి నష్టం జరిగిన బాధితకుటుంబాలకు మాజీ సర్పంచ్ చెల్లూరి కృష్ణారావు,చెల్లూరి నాని ఆర్థిక సహాయం అందించారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన గాడు సన్యాసులు కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఇరవై ఐదు కేజీల బియ్యం నిత్యావసర సరుకులు, దేనా బోయిన మంగ కుటుంబానికి పది వేల రూపాయలు ఏభై కేజీల బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అగ్నిప్రమాదం లో సర్వం కోల్పోయిన ఆ ఇద్దరికి మావంతు సహాయ సహ కారాలు అందించామని తెలిపారు.

మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన వైఎస్ఆర్ ఆసరా

- వైకాపా తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల

విశాఖసిటీ : వైఎస్ఆర్ ఆసరా పథకం రాష్ట్రంలో మహిళల జీవితాల్లో వెలుగులు నింపాయని వైకాపా తూర్పు సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల అన్నారు. శుక్రవారం ఎంవీపీ కోలనీలోని ఆమె క్యాంపు కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో అక్కరమాని మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దాదాపు 90 శాతం పూర్తి చేశారని పేర్కొన్నారు. నగదును నాలుగు విడతల్లో నేరుగా డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమా అవుతుందన్నారు. తన పుట్టిన రోజు నాడు వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని అమలు చేయ డం ఆనందంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా పలు సంఘాల ప్రతినిధులు రాజ్ కుమార్, చెన్నా సంగీతారావు, పి.నరేష్ లు విజయనిర్మల, వెంకటరావు దంపతుల్ని ఘనంగా సత్కరించారు.

అంతర్వేది దోషులను కఠినంగా శిక్షించాలి

బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు

అచ్యుతాపురం : అంతర్వేదిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథాన్ని కాల్చిన దోషులను కఠినంగా శిక్షించాలని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యలయం వద్ద బిజెపి ఆద్వర్యంలో అంతర్వేది దోషు లను కఠినంగా శిక్షించాలంటూ ధర్నా నిర్వహించి అనంతరం ఆర్ ఐ రమణ కు వినతిపత్రం అందజేశారు.

ఈ ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంతర్వేది దుర్ఘటన వలన రాష్ట్రంలో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని విమర్శించారు.

అలాగే ఈ సంఘటనపై సిబిఐ విచారణ, సమగ్ర న్యాయ విచారణ జరపాలని ముమ్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షం లో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి గొంతిన భక్త సాయిరాం, బిజెపి నాయకులు రాజాన రాజు, మేరుగు కాసుబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో

వైసీపీ ప్రభుత్వం ముందు వరుసలో వుంది

51వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ

కంచరపాలెం : సంక్షేమ పథకాల అమలులో వైసీపీ ప్రభుత్వం ముందు వరుసలో వుందని 51 వ వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 51 వ వార్డు పరిధి గాంధీనగర్ సచివాలయంలో శుక్రవారం వైఎస్.ఆర్ ఆసరా పథకాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా రెయ్యి వెంకట రమణ మాట్లాడుతూ ఆనాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన ఆదర్శంగా తీసుకున్న ముఖ్యమంత్రి వర్యులు వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఆనాడు ఆడపడుచులకు ఇచ్చిన మాట ప్రకారం దానికి కొనసాగింపుగా ఈరోజు అట్టహాసంగా వైయస్సార్ ఆసరా పథకం ప్రారంభించడం అబినందనీయమని అన్నారు. ఈ పథకం లో 2678 మందికి 5 కోట్లు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అంతకు ముందు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తో పాటుగా 51 వ వార్డు సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు బూత్ మెంబెర్స్, బూత్ కన్వీనర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూ సంస్థలు, దేవాలయ ఆస్తులు పై

జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలి

చోడవరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు

చోడవరం : హిందూ సంస్థలు, దేవాలయాల ఆస్తులు పై ఇటీవల జరుగుతున్న దాడులు పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలంటూ చోడవరం బిజెపి నాయకులతో పాటు, ధార్మిక సంస్థల ప్రతినిధులు డిప్యూటీ తహసీల్దార్ రాజా కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా హిందూ దేవాలయాల్లో అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని, ప్రభుత్వం వీటిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం బిజెపి టౌన్ అధ్యక్షులు పి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు బి ఏ నరసింహం (చంటి), దొడ్డి శ్రీను, సమరసత సేవా ఫౌండేషన్ ఉత్తరాంధ్ర ప్రచారక్ నరసింహాచారి, కొసరు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మాటతప్పని ..మడమ తిప్పని నేత సీఎం జగన్

వైఎస్ఆర్ ఆసరాతో మహిళలకు ఎంతో మేలు : ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు

అచ్యుతాపురం : పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మహిళలు ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేసి మాటతప్పని ..మడమతిప్పని నేతగా సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో చిరస్తాయిగా నిలిచిపోతారని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబురాజు) అన్నారు . శుక్రవారం ఆయన స్థానిక మండల కార్యలయంలో వైఎస్ఆర్ ఆసరా పథకం ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. తండ్రి బాటలో ఆయన తనయుడు సీఎం జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తూ మహిళలకు మేలు చేయాలని వైఎస్ఆర్ ఆసరా పథకం ప్రారంభించారన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ), వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు, యలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నర్మాల కుమార్, వైసిపి మండల కన్వీనర్ మారిశెట్టి సూర్యనారాయణ, దేశంశెట్టి శంకర్, పిన్నంరాజు వాసు, కూండ్రపు వెంకునాయుడు, రావి శోభన్ బాబు, ఎంపీడీఓ మహేష్, తహిసీల్దార్, వైసిపి నాయకులు , డ్వాక్రా అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

పెదపాడు గ్రామ గిరిజనులకు తప్పిన పెను ప్రమాదం

జిల్లా ఎస్పి బి.కృష్ణారావు ఐ.పి.ఎస్

విశాఖసిటీ : ఈ మధ్య మావోయిస్టులు పెట్టిన మందు పాతరలకు పెదబయలు మండలం చింతలవీధి గ్రామం చెందిన ఇద్దరు గిరిజనులు తేది.02.08.2020 న చనిపోవడం జరిగింది.మందుపాతర పేలుడులో చనిపోయిన గిరిజనులకు సంఘీభావంగా, మావోయిస్ట్ లకు వ్యతిరేకంగా ర్యాలీ చేసిన ఆచుట్టుప్రక్కల గ్రామాల గిరిజనులు మాకు విధ్వంసం వద్దు, మీరు మా మన్యాన్ని విడిచిపొండి అని గిరిజనులు ముక్తకంఠంతో హెచ్చరించారు. దీనిపెకి జవాబుగా తమ వైపు తప్పు జరిగిందని మావోయిస్టులు పత్రికా ప్రకటన ఇచ్చారు. నెల రోజులు గడవకుండానే జీ.కె.వీధి మండలం, పెదపాడు గ్రామం - చీడిగొంది గ్రామాల మధ్యగల కాలిబాటలో మూడు శక్తివంతమైన మందుపాతరలను అమర్చారు. దీనిని బట్టి మావోయిస్టులు ద్వంద్వ వైఖరి చెప్పేదొకటి చేసేది ఒకటిగా తమది. రెండునాలుకల ధోరణి అని చెప్పకనే చెప్పారు. గిరిజనుల యడల మావోయిస్టులకు చిత్తశుద్ధి లేదని మావోయిస్టులు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ఎంతకైనా దిగజారుతారని గిరిజన యువత, గ్రామ పెద్దలు, మేధావులుఅందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈనెల 8వతేదీన పెదపాడు - చిడిగొంది గ్రామాల మధ్య మావోయిస్టులు అమర్చిన మందుపాతరలు చాలా శక్తివంతమైన

వని వాటిని సకాలంలో పోలీసు గుర్తించడం, వాటిని నిర్వీర్యం చేయడం కోసం నిష్ణాతులైన బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ను జిల్లా హెడ్ క్వార్టర్స్ పర్యవేక్షణలో వారిని పంపి వెలికితీయడం చాలా ప్రమాదకరమని గుర్తించి మందుపాతరలను సకాలంలో పత్రికా ప్రతినిధులు చూస్తుండగా పేల్చివేయడం జరిగింది. అది చూసిన పెదపాడు, మెట్టుగూడ, చీడిగొంది, కుంకుమపూడి గ్రామస్తులు మందుపాతర పేలుడు శబ్దంకు భయకంపితులై ఇలాంటి ప్రమాదకరమైన మందుపాతరలను మా గ్రామాల మధ్య పెడతరాని మావోయిస్ట్ లను దూషించారు. మావోయిస్ట్ లు ఇలాంటి విధ్వంసాలకు పాల్పడడం ఏమీటని గిరిజనులు ప్రశ్నించారు, మాకు అభివృద్ధి కావాలి, మా పిల్లల భవిష్యత్తు పురోభివృద్ధి చెందాలి అంటే మావోయిస్ట్'లు మన్యం విడవాలని గిరిజనులు కోరుతున్నారు. స్థానిక గిరిజనులు తమకు పెనుప్రమాదం తప్పిందని లేదా మరో చింతలవీధి పునరావృతమయ్యేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ఈ మందుపాతరలను శోధించి, తమ ప్రాణాలకు తెగించి, మావోయిస్ట్ లు పాతిపెట్టిన మందుపాతర్ల నుండి మమల్ని కాపాడినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

మాధవధార : మహిళా సాధికారతే లక్ష్యంగా అక్కచెల్లమ్మలు జీవితాల్లో వెలుగులు నింపడానికి జగనన్న ప్రభుత్వం వైయస్ఆర్ ఆసరా పథకం ద్వారా ప్రతి డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల నాటికీ వున్నా అప్పును మొదట విడత అక్క చెల్లమ్మల ఖాతాలో జమచేసిన శుభ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆదేశాల మేరకు వై.యస్.ఆర్ ఆసరా పథకం ద్వారా లబ్ది పొందిన మహిళలు ముఖ్య మంత్రి వర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో...

వార్డు అధ్యక్షు రాలు పప్పల సునీత, పైడి కృష్ణారావు మాస్టర్, సీపాన రాము, ఎం.లక్ష్మీ, సుమతి, సరస, మాలతి, సరస్వతి, మరియు పార్టీ అభిమానులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వరల్డ్ ఎగైనెస్ట్ కరప్షన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ అంబాసిడర్‌గా నాయుడు రాజశేఖర్

విశాఖసిటీ : ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ వరల్డ్ ఎగైనెస్ట్ కరప్షన్ (నీతి అయోగ్ గుర్తింపు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ అంబాసిడర్గా నాయుడు రాజశేఖర్ ని నియమించినందుకు శ్రీకాకుళం జిల్లా ప్రస్తుత జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షుడు మరియు గతంలో విశాఖపట్నం జిల్లా జడ్జిగా తిరుమల తిరుపతి దేవస్థానం న్యాయాధికారిగాయాంటీ కరప్షన్ బ్యూరో న్యాయస్థానానికి జడ్జిగా పనిచేసిన జస్టిస్ పి. జగన్నాధ రావు అభినందనలు తెలిపారు. ఈ పదవి చేపట్టేందుకు ఈయనకు జిల్లా మేధావుల ఫోరం పూర్తి మద్దతు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతిని కూకటివేళ్లతో పెకలించి విధంగా భవిష్యత్తులో చేస్తామని పత్రికాముఖంగా ఆశిస్తున్నాం.

46 వార్డు వైస్సార్సీపీ అభ్యర్థి కట్టుమూరి సతీష్ తో డ్వాక్రా మహిళలు...
వైస్సార్ ఆసరా చెక్కుల ప్రొసీడ్ కాపీను మహిళలకు అందజేస్తున్న 47వ వార్డు వైస్సార్సీపీ అభ్యర్థి కంటిపాము కామేశ్వరి

సీఎం జగన్ ఫొటోకు పాలాభిషేకం

నాతవరం : నాతవరంలో శుక్రవారం వైయస్సార్ ఆసరా పథకం ప్రారంభం సందర్భంగా డ్వాక్రా మహిళలు ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చినబాబు, ఏపిఎం మంగ, డ్వాక్రా మహిళలు పాల్గన్నారు. అదే విధంగా మండలంలోని చమ్మచింతలో వైసిపి నాయకులు మైనం వెంకట భాస్కర్(బాబు), మైనం గోపి ఆధ్వర్యంలో వైయస్సార్, ముఖ్యమంత్రి వైయస్. జగన్, నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ ఫొటోలకు క్షీరాభిషేకం చేశారు.

ధర్మ పరిరక్షణకు దీప ప్రజ్వలన చేసిన జన సైనికులు

మధురవాడ : మహా విశాఖ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ధర్మ పరిరక్షణకు మత సామరస్యాన్ని కాపాడేందుకు చేపట్టిన దీప ప్రజ్వలన కార్యక్రమం జోన్ 1 పరిధి 7వ వార్డు పరిదిలో చంద్రంపాలెం లో దుర్గా దేవి ఆలయంలో శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ అభ్యర్థి నాగోతి అమరావతి చేతులమీదుగా కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు బి.వి.కృష్ణయ్య, బి.జే.పి.7వ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్,జనసేన నాయకులు సంతోష్ బరాటం, పిల్లా శ్రీనివాస్, సాగర్ మల్ల, పేకేటి శ్రీను, పైడికొండల సునీల్ నాయుడు, నర్సినాయుడు, వి చిన్న, గోపి, జగ్గుపిల్లి నాని, మరియు బి.జే.పి 7వ జనరల్ సెక్రెటరీ ఫణికుమార్,సాగర్ మల్ల, నర్సి నాయుడు , వి చిన్న,జగ్గుపిల్లి నాని, మరియు బి.జే.పి 7వ జనరల్ సెక్రెటరీ ఫణికుమార్, బి.జే.పి. సిటి ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎం. ఉదయభాస్కర్ జనసేన మరియు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్

పూర్ణ మార్కెట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వై.ఎస్.అర్. ఆసరా పథకం మహిళ సంక్షేమ అభివృద్ధి కొరకు పొదుపు సంఘాల రుణ మాఫీ అమలు గురించి 35వ,వార్డు గ్రామ సచివాలయం 204 సీఈవో, వార్డు సెక్రటరీలు, ఆర్ పి లు ఆధ్వర్యంలో వై.ఎస్.అర్ ఆసరా ప్రారంభోత్సవం జరిగినది. ఈ యొక్క ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ,వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్‌అభ్యర్థి అలుపనకనకరెడ్డి పాల్గొని ఇక్కడికి వచ్చిన డ్వాక్రా మహిళలతో కొంత సేపు మాట్లాడుతున్న సందర్భంలో ...

అక్కడ వున్నా పొదుపు సంఘాలు మహిళ లందరూ కూడా జైజగన్ జై జై జగన్ నినాదాలు వినిపించారు.

అనంతరం డ్వాక్రా మహిళలు అందరకు ఆహార పొట్లాలు అందజేశారు, ఈ యొక్క కార్యక్రమంలో, వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా వైయస్సార్ ఆసరా కార్యక్రమం

మాట్లాడుతున్న పోలిరెడ్డి రాజబాబు

గొలుగొండ : మండలంలో పలు గ్రామాల్లో వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొత్తమల్లంపేట పంచాయతీలో వైసిపి నాయకులు పోలిరెడ్డి రాజబాబు ఆధ్వర్యంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలతో కలిసి రుణమాఫీ అయినందుకు ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాజుబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు లా కాకుండా ఇచ్చిన మాట కొరకు మాట తప్పకుండా రుణమాఫీ చేసిన ఘనత ముక్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ నూకరాజు, వైసిపి నాయకులు బడ్డి ఎర్రినాయుడు, సింగంపల్లి అప్పలనాయుడు, నిద్ర దేవుడునాయుడు, ఈగల పెదబాబులు, నిద్ర వరహాలదొర, అల్లు శివ పాల్గన్నారు. అదే విధంగా పాతమల్లంపేట మాజీ సర్పంచ్ లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో ద్వారకానగర్‌లో, చీడిగుమ్మలలో వైసిపి నాయకులు సుర్ల గిరిబాబు ఆధ్వర్యంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి ...

కంచరపాలెం : కంచరపాలెం పరిది కన్వెంట్ కూడలి జ్ఞానపురం రైల్వే స్టేషన్ బస్ షెల్టర్ వద్ద మృతి చెంది పడి వున్న మృత దేహన్ని శుక్రవారం కంచరపాలెం గుర్తించారు. ఇందుకు సంబందించి కంచరపాలెం హెచ్.సిఆర్.రామరావు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. శుక్రవారం ఉదయం 10 .30 గంటల ప్రాంతంలో జ్ఞానపురం రైల్వే స్టేషన్ బస్ షెల్టర్ వద్ద ఒక వ్యక్తి మృతి చెంది పడి వున్నాడని జ్ఞానపురం దయాస్ నగర్ ప్రాంతానికి చెందిన నందెల గణేష్ కుమార్ శుక్రవారం కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసాడు. విశయం తెలుసుకున్న పోలీసు లు ఘటన స్థలానికి చేరుకొని స్థానికులవద్ద వివరాలు సేకరించారు. అయితే మృతి చెందిన వ్యక్తి స్థానికంగా భిక్షటణ చేస్తూ బస్ షెల్టర్ వద్దే వుంటాడని తెలిపారు.కేసు నమోదు చేసుకున్న పోలీసు లు మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీ హెచ్ కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వయస్సు సుమారు (40) సంవత్సరాలు ఉంటాయని మృతి చెందిన వ్యక్తి చామన ఛాయా రంగు కలిగి నీలం రంగు జిన్ ప్యాంట్ దరించి వున్నాడని ఆచూకీ తెలిసినవారు కంచరపాలెం పోలీసు లకు సంప్రదించాలని తెలియజేశారు.

పీపీపీ ముసుగులో ప్రభుత్వ ఆస్తుల కేటాయింపు అన్యాయం

మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ స్థల పరిరక్షణకు ఉద్యమిస్తాం... వైస్సార్ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించిన సీపీఐ..

విశాఖపట్నం : విశాఖ నగర పరిధి మద్దిలపాలెం ఆర్టీసీ కాంప్లెక్స్ స్థలాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించేందుకు పీపీపీ పద్ధతిలో ప్రైవేటు నిర్మాణ సంస్థలకు అప్పజెప్పాలన్న వైస్సార్ ప్రభుత్వ నిర్ణయాన్ని సీపీఐ వ్యతిరేకిస్తోందని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు బాధ్యత వహిస్తూ ప్రభుత్వమే నిర్మాణాలు చేస్తే బాగుంటుందని సీపీఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు అభిప్రాయపడ్డారు.వైస్సార్ ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయలు విలువు చేసే ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పీపీపీ పద్ధతిలో నిర్మాణాలు చేపట్టడం వెనుక భారీ కుట్రకోణం దాగివుందని పేర్కొంటూ ఇంత ఖరీదైన భూములను లీజు పేరుతో ప్రైవేటు వారికీ కేటాహిస్తే తిరిగీ ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే ఆవకాశం ఉంటుందా అని ప్రశ్నించ్చారు.

అంతర్వేది రథం దగ్ధం చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి

కొయ్యూరు : అంతర్వేది రథం దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హిందూ ధర్మపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొయ్యూరు మండల ప్రచారక్ ఇ.మల్లిబాబు మాట్లాడుతూ అంతర్వేది గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథం దగ్ధం సంఘటన యావత్ రాష్ట్రంలోని హిందూ ప్రజల హృదయాలను దారుణంగా గాయపరిచిందన్నారు. ఈ సంఘటన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారన్నారు. హిందూ దేవాలయాలు, ఆస్తుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్య దోరణి ఇటువంటి సంఘటనకు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో కె.వీర్రాజు, ధర్మజాగారణ సమితి గిరిజన పరియోజన ప్రముఖ్ డివిడి.ప్రసాద్, కొయ్యూరు ప్రముఖ్ కె.వెంకటేశ్వరరావు, బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, పల్లా కళ్యాణం, ఎం.అబ్బులు, కె.లింగ మూర్తి, బి.సోమరాజు, రమణ పాల్గొన్నారు.

గర్భిణీ, బాలింతలకు మొదటి రెండు సంవత్సరాలు ప్రాముఖ్యమైంది

కంచరపాలెం : గర్భిణీ , బాలింత లకు మొదటి రెండు సంవత్సరాలు ప్రాముఖ్యమైనవని ఐసీడీఎస్ అర్బన్ - 1 అంగన్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ మేరకు అంగన్వాడీ కేంద్రంలో వెయ్యి రోజుల సంబరాలు ఘనంగా నిర్వహించారు .కప్పరాడ - 2 అంగన్వాడీ కేంద్రంలో వెయ్యి రోజుల వేడుకలను పురష్కరించుకొని శుక్రవారం ఉదయం గర్భిణీ , బాలింత మహిళలకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు .

గర్భిణి స్త్రీ గర్భం దాల్చి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాలు ప్రాముఖ్యమైందని వివరించారు . ఆయా సమయాల్లో గర్భిణి స్త్రీ జాగ్రత్తలు పాటిస్తూ పౌష్టిక ఆహారం తీసుకోవడంతో పాటుగా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కప్పరాడ 1 , 2 , ఇందిరానగర్- 3 , రాంజీ ఎస్టేట్, తిక్కవానిపాలెం, జేపి. నగర్ అంగన్వాడీ కార్యకర్తలు, సచి వాలయం మహిళా పోలీసులు విజయ కుమారి, రమణి, జోష్నా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా మహిళలకు వరం లాంటిది

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్బాషా



కడప : వైఎస్ఆర్ ఆసరా మహిళలకు వరం లాంటిదని, డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి. అంజాద్బాష పేర్కొన్నారు. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి వర్యులు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తో కలిసి స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని గొప్ప నేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కుంటూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తూ ఒక దృఢసంకల్పంతో ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి వరులకు మహిళా లోకం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఆయన తన సుదీర్ఘ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి సమస్యలు గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందరినీ ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం వైయస్సార్ ఆసరా కార్యక్రమం ద్వారా డ్వాక్రా మహిళల రుణాలు నాలుగు విడతల్లో మాఫీ చేయడం జరుగుతుందన్నారు.

దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మహిళలు అందరినీ లక్షాధికారులను చేయాలని రాజన్న కలలు కన్నార న్నారు. ఆ కలల సాకారం చేసే దిశగా మన ముఖ్యమంత్రి వర్యులు11-4-2019 నాటికి డ్వాక్రా మహిళల రుణాలన్నీ నాలుగు విడతల్లో మాఫీ చేయడం జరుగుతుందని మాట ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల మంది మహిళలకు 6వేల800 కోట్ల రూపాయలు నేడు ముఖ్యమంత్రి వర్యులు చేతుల మీదుగా బటన్ నొక్కి వారి అకౌంట్ కు జమ చేయడం జరుగుతుందన్నారు. కడప నియోజకవర్గానికి సంబంధించి3661 డ్వాక్రా సంఘాలకు గానూ130 కోట్ల 73 లక్షల రూపాయలు రుణం ఉండగా మొదటి విడత కింద32 కోట్ల 68 లక్షల రూపాయలు వారి అకౌంట్ కు జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేసి వారి జీవన ప్రమాణాలు పెంచాలని ముఖ్యమంత్రివర్యులు నిత్యం మహిళల గురించే ఆలోచిస్తున్నారన్నారు. ప్రతి సంక్షేమ పథకం లో కూడా మహిళలకు పెద్దపీట వేస్తూ ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

జగనన్న అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా తల్లుల ఖాతాలో ఏడాదికి 15 వేల రూపాయలు వారి అకౌంట్ కు జమ చేయడం జరిగిందన్నారు. వైయస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళలందరికీ 18,750 రూపాయలు వారి అకౌంట్ కు జమ చేయడం జరిగిందన్నారు. వీరందరూ మంచి వ్యాపారం చేయాలనే ఉద్దేశంతో18,750 రూపాయలు పెట్టుబడి నిధి కింద పెట్టుకొని బ్యాంకులతో మాట్లాడి రుణాలను ఇప్పించడం జరుగుతుందన్నారు. మహిళలు తీసుకున్న రుణాలతో పెద్ద పెద్ద కంపెనీలు అముల్, హిందుస్థాన్, వంటి కంపెనీలతో మాట్లాడి డ్వాక్రా మహిళలు నడుపుతున్న చిన్నచిన్న షాపులకు డైరెక్టుగా కంపెనీల నుంచి సరుకులు వేసే విధంగా ప్రభుత్వం చర్చలు జరిపిందన్నారు.

వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా శిశుమరణాలు తగ్గించాలనే ఉద్దేశంతో బాలింతలు, గర్భవతులు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని18 వందల 70 కోట్ల రూపాయలు ఈనెల 7వ తేదీన ముఖ్యమంత్రివర్యులు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారికి నామినేటెడ్ పదవుల లో మరియు నామినేటెడ్ వర్కు లలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఒక చట్టాన్ని కూడా తీసుకు రావడం జరిగిందన్నారు. సమాజంలో మహిళలకు జరుగుతున్న అఘాయిత్యాలు నిరోధించేందుకు దిశ చట్టాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించడం జరిగిందన్నారు. దిశా చట్టం ద్వారా అఘాఇత్యాలకు పాల్పడిన వారిని 7 రోజులలో విచారణ పూర్తి చేసి 21 రోజులలో వారికి కఠిన శిక్షలు పడే విధంగా దిశా చట్టాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో మహిళలందరూ మంచి మనసున్న మన ముఖ్యమంత్రివర్యులను ఆశీర్వదించి మీ దీవెనలు కొనసాగించాలన్నారు.

అనంతరం కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి వర్యులు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలు అవుతున్నప్పటికీ పేదవారు పేదల గానే మిగిలిపోయారన్నారు. నేడు ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కాకముందే ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తన్నారన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చి విద్యార్థులకు యూనిఫాం, బుక్స్, అన్ని సమకూర్చి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏ ఏర్పాటుచేసి పేదల అందరూ ఉన్నత చదువులు చదివేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బుతో మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకు ని రాబోయే రోజులలో లక్షాధికారులు గా ఎదగాలన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లవన్న, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ, 31 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అజ్మతుల్లా, వైఎస్ఆర్ సీపీ నాయకులు దాసరి శివప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

భావనపాడు పోర్టుతో ప్రయోజనం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్

శ్రీకాకుళం : భావనపాడు పోర్టు వలన జిల్లాకు ప్రయోజన కరమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ అన్నారు. భావనపాడు పోర్టు నిర్మాణంపై తయారు చేసిన డిపిఆర్ పై కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష జరిగింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రైట్స్ సంస్థ రూ.3669.95 కోట్లతో రూపొందించిన డిపిఆర్ ను ఆమోదించారని తెలిపారు. పోర్టు వలన జిల్లాకు ప్రత్యేకంగా, పరోక్షంగా అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. మొదటి దశలో 3 సాధారణ బెర్తులతో పాటు ఒక బల్క్ బెర్తు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో 9.18 మిలియన్ టన్నుల కార్గో సామర్థ్యంతో కార్యకలాపాలు నిర్వహిస్తుందని అన్నారు. పోర్టు నిర్వాసితులతో సామరస్యధోరణిలో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా అభివృద్ధికి, ఆ ప్రాంత అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు మాట్లాడుతూ బ్రేక్ వాటర్స్ ఉత్తరం వైపున ఫింగర్ జెట్టి ఒక దానిని ప్రతిపాదించాలన్నారు. తద్వారా దేవునల్తాడ, భావనపాడు గ్రామస్తులు వినియోగించు కోగలరని చెప్పారు. పోర్టుకు రైల్వే కనెక్టివిటీ రానుందని అన్నారు. నిర్వాసితులకు, భూ సేకరణకు రూ.12 వందల కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేవునల్తాడ, భావనపాడు మధ్య గల తీర ప్రాంతం పోర్టు నిర్మాణానికి అత్యంత అనువైనదని చెప్పారు. ఏపీ మారిటైమ్ బోర్డ్ జెట్టి నిర్మాణానికి కూడా సానుకూలంగా ఉందని అన్నారు. సూత్రప్రాయంగా అంగీకారాన్ని తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. డిపిఆర్ తయారీ సంస్థ రైట్స్ ఏజిఎం శర్వానంద్ మాట్లాడుతూ డిపిఆర్ ను గూర్చి వివరించారు. మొదటి దశలో 150 ఎకరాల్లో స్టోరేజి, మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలతో పాటు చత్తీస్ ఘడ్, జారండ్,దక్షిణ ఒడిషా తదితర రాష్ట్రాలు పోర్టు సేవలను ప్రధానంగా వినియోగించుకోగలవని చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె నివాస్, జేసీ సుమిత్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి, డిప్యూటీ కలెక్టర్ పి.అప్పారావు, సర్వే ఎడి ప్రభాకర్, మత్స్య శాఖ జెడి పివి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి అయితే

3 జిల్లాల్లో 8 లక్షల ఎకరాలకు సాగునీరు

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

విశాఖపట్నం : ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి అయితే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందు తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పై నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సేకరణ ను త్వరితగతిన పూర్తి చేయాలని పోలవరం ప్రాజెక్టు ఉప కలెక్టర్ మురళిని ఆదేశించారు. భూ సేకరణలో ఇబ్బందులు ఏమైనా ఉంటే స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయంతో సమస్య పరిష్కరించుకోవాలన్నారు. కుడి, ఎడమల చానెల్స్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, రీ టెండరింగ్ ప్రొసెస్ జరుగుతోందని దానిని పూర్తిచేయాలని ఇ.ఇ.ని ఆదేశించారు. రీటెండర్ పూర్తి అయితే ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి అయితే విశాఖపట్నం జిల్లాలో మొత్తం 3.25 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, తాగునీటికి సమస్య ఉండదన్నారు. జిల్లాలో 7 శాసన సభ

నియోజక వర్గాలలో చోడవరం లో 75503 ఎకరాలు, అనకాపల్లి లో 38028 ఎకరాలు, పాయకరావుపేట లో 7523 ఎకరాలు, నర్సీపట్నం లో 47874 ఎకరాలు, పెందుర్తి లో 47672 ఎకరాలు, భీమిలి లో 55347 ఎకరాలు, మాడుగుల లో 52905 ఎకరాలకు సాగునీరు అందుతుందని, విజయనగరం జిల్లాలోని నియోజక వర్గాలలో 8 నియోజక వర్గాలకు

సాగునీరు అందుతుందని, ఎస్.కోట లో 99812 ఎకరాలకు, విజయనగరం లో 21500 ఎకరాలకు, గజపతినగరం లో 100376

ఎకరాలకు, నెల్లిమర్ల లో 37241 ఎకరాలకు, చీపురపల్లి లో 69115 ఎకరాలకు, బొబ్బిలి లో 41461 ఎకరాలకు, సాలూరు లో 11600 ఎకరాలకు, తెర్లాం లో 18832 ఎకరాలకు సాగు నీరు అందుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలోని 3 నియోజక వర్గాలకు సాగునీరు అందుతుందని, రాజాం లో 7085 ఎకరాలకు, ఆముదాలవలస లో 15585 ఎకరాలకు, ఎచ్చెర్ల లో 52329 ఎకరాలకు సాగు నీరు అందుతుందని ఆయన వివరించారు. ఆయా నియోజక వర్గాల శాసన సభ్యులు తమ సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు బి.వి. సత్యవతి, శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ, కన్నబాబురాజు, గుడివాడ అమర్ నాథ్, అదీప్ రాజ్, డిసిసిబి అధ్యక్షులు సుకుమార వర్మ, జిల్లా జాయింట్ కలెక్టర్ వి. వేణుగోపాల్ రెడ్డి, పోలవరం ప్రాజెక్టు ఉప కలెక్టర్ మురళి, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి లింగ నిర్ధారణ నిర్మూలన నిషిద్ధ చట్టం

- జిల్లా స్థాయి ఎడ్వైజరీ కమిటీ సమావేశము

విశాఖపట్నం : ఆడపిల్లను రక్షించుకుందాం - అడ శిశువుల భ్రూణ హత్యలను నిర్మూలిద్దాం అనే నినాదం తో లింగ నిర్ధారణ నిర్మూలన నిషిద్ధ చట్టం ను జిల్లాలో పటిష్టం గా అమలు పరచుటకు గాను జిల్లా స్థాయి లింగ నిర్ధారణ నిర్మూలన నిషిద్ధ చట్టం, జిల్లా స్థాయి ఎడ్వైజరీ కమిటీ సభ్యులు, తేది. 11.09.2020 న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.కె.విజయలక్ష్మి వారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయములో సమావేశము నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశము లో సభ్యులు మండలాల వారీగా విశాఖపట్నం జిల్లాలో స్త్రీ పురుష నిష్పత్తిని అధ్యయనం చేసి వారి

యొక్క సూచనల తెలియచేసినారు. ఇందులో భాగంగా తక్కువ నిష్పత్తి గల మండలాలపై ప్రత్యేక నిఘాను పెట్టి స్త్రీ పురుష నిష్పత్తిని పెంచడానికి సలహా ఇచి యున్నారు. అందుకు గాను జిల్లాలో ఎన్‌జిఓలతో కలిసి పని చేయవలసినదిగా సలహా ఇచి యున్నారు. ఈ సమావేశము లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.కె.విజయలక్ష్మి గారు. ఎడ్వైజరీ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

భూకబ్జాదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

విశాఖలో జరుగుతున్న భూ వ్యవహారాలపై సియం జగన్ సీరియస్

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి

విశాఖసిటీ : విశాఖ నగరంతో పాటు రూరల్ ప్రాంతంల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణలు చేస్తున్న వారిపై రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఉక్కుపాదం మోపుతామని తీవ్రంగా హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవరం నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న విజయసాయిరెడ్డి మాట్లాడుతూ విశాఖ పరిపాలనా రాజధానిగా ఆవిర్భవిస్తున్న తరుణంలో ఇక్కడి భూముల ధరలు పెరుగుతున్నయని ఈ అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని కొంతమంది భూఆక్రమణదారులు పార్టీల పేరు చెప్పుకొని ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని అన్నారు. విశాఖ నగరంలో కాపు, యాదవ, వెలమ, మత్స్యకార, సామాజిక వర్గాలకు చెందినవారు అధికంగా ఉన్నప్పటికీ, భూములన్నీ కూడా మిగిలిన అగ్ర సామాజికవర్గాల వారి చేతుల్లో ఉన్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. విశాఖ చిన్న పట్టణంగా ఉన్న సమయంలో వివిధ ప్రాంతాలకు చెందిన అగ్ర సామాజికవర్గాల వారు ఇక్కడికి వచ్చి పెట్టుబడులు పేరుతో స్థానికంగా నివస్తున్నరని అన్నారు. పెట్టుబడుల పేరుతో బిసి వర్గాల వారిని మభ్యపెట్టి వారికి తెలియకుండా అతి తక్కువ ధరలకు వారి భూములతో పాటు ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించు కున్నారని విజయసాయిరెడ్డి అన్నారు. చట్టబద్ధంగా భూములను కొనుగోలు చేసుకుంటే ఇబ్బంది లేదు. కానీ భూములను ఆక్రమించుకుంటే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఇలా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న కొందరు కోర్టులకెక్కి స్టే తెచ్చుకున్నారని విజయసాయిరెడ్డి చెప్పారు.

ఈ స్టేలు ఎంతో కాలం కొనసాగవని, వీటికోసం ప్రత్యేక న్యాయవాదులను నియమించి, స్టేలు వెకేట్ చేయించామని ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు ఇచ్చారని ఆయన వెల్లడించారు.

విశాఖ నగరంలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూముల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్లను అప్రమత్తత చేసి, వాటిపై దర్యాప్తు జరిపించామని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇలా భూములను ఆక్రమించుకున్న వారు ఇప్పటికే జైలుకు వెళ్లారని, త్వరలోనే మరికొంతమంది జైలుకు వెళ్లనున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వ స్థలాలు ఎక్కడైనా ఆక్రమణకు గురైనట్లు ప్రజలకు తెలిస్తే, వెంటనే ఆ విషయాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సీపీ తదితరుల దృష్టికి తీసుకువచ్చి,

ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రజలు సహక రించాలని విజయసాయిరెడ్డి విజ్ఞప్తి చేశారు. భూములు ఆక్రమించుకున్న వారు ఎంతటి వారైనా, ఏ స్థాయిలో ఉన్నా, కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

అక్కచెల్లెమ్మల సంక్షేమమే ఈ ప్రభుత్వ ధ్యేయం

- ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు

అక్కయ్యపాలెం : అక్కచెల్లమ్మల సంక్షేమం, స్వావలంబన, సాధికారతే ఈ ప్రభుత్వ ధ్యేయ మని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు అన్నారు. శుక్రవారం 46 వార్డులో కైలాసపురం, శాంతిపురం సచివాలయంలో జరిగిన వై.యస్.ఆర్ ఆసరా పథకం ప్రారంభో త్సవం లో ముఖ్య అతిగా పాల్గొని వారిచేతులు మీదుగా అక్క చెల్లమ్మలకు ప్రాసీడింగ్ కాపీని అందజేసారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అక్కచెల్లమ్మను లక్షాధికారిని చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారు వై.యస్.ఆర్ ఆసరా పథకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండో ఏడాది నుంచి డ్వాక్రా మహిళలకు వై.యస్.ఆర్ ఆసరా పథకాన్ని తీసుకొస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పినట్లుగానే ఇవాళ వై.యస్.ఆర్ ఆసరా పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. చంద్రబాబు హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మోసంచేసారని కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయిన ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నారని అన్నారు. అధికారం చేపట్టిన 14 నెలలు కాలంలో మహిళలకు మేలుచేసే ఎన్నో పథకాలు తీసుకువచ్చారని అన్నారు.. ఈ కార్యక్రమంలో జోన్-4 కమిషనర్ సింహచలం ,ఏ పీ డీ పైడితల్లి, 46వార్డు అభ్యర్థి కటుమూరి సతీష్,మాజీ కార్పొరేటర్ బానాల శ్రీను,నీలి రవి,ఆళ్ళ శ్రీను,వసంతల అప్పారావు,కె.చిన్న బి.గోవింద్,సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో కొత్తగా 9999 కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. గురువారం నాటికి 44,52,128 టెస్టులు పూర్తయ్యాయి. గడిచిన 24 గంటల్లో 71,137 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా వీరిలో 9,999 మందికి పాజిటివ్‌గా తేలింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 5,47,686 కు చేరింది. కొత్తగా 77 మంది మరణించగా మొత్తం ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 4,779 చేరింది. గురువారం 11,069 మంది కరోనా నుంచి కోలుకోని డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ గురువారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఇప్పటి వరకు ఏపీలో 4,46,716 మంది కోలుకున్నారు. ప్రస్తుతం 96, 191 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కరోనా కారణంగా నిన్న కడపలో 9, చిత్తూరులో 8, నెల్లూరులో 8, ప్రకాశంలో 8, కృష్ణాలో 7, గుంటూరులో 7, అనంతపూరంలో 6, విశాఖలో 6, విజయనగరంలో 5, పశ్చిమగోదావరిలో 5, తూర్పు గోదావరిలో 4, శ్రీకాకుళంలో 3, కర్నూలులో 1 చొప్పున మరణించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com